నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 17, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు




## వైభవంగా రామలింగేశ్వరుని బ్రహ్మోత్సవాలు

జనంతో కిక్కిరిసిపోతున్న చెర్వుగట్టు

కళ్యాణానికి కదలి వస్తున్న అశేష భక్తజన సందోహం



16లో...

# సార్వత్రిక సమ్మె సంపూర్ణం



- రహదారులపై రాస్తారోకోలు, ధర్నాలు
- కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఆందోళనలు
- నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన ఉపాధ్యాయులు

ప్రభాతవార్త, సూర్యాపేట : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని రైతులకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను అమ్మకాన్ని నిలిపివేయాలని శుక్రవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మిక, కర్షక, ఉపాధ్యాయ సంఘాల నాయకులు చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతం అయ్యింది. నల్లబ్యాడ్జీలను ధరించి ఉపాధ్యాయులు, ఉద్యోగులు నిరసన తెలుపుతూ విధులకు హాజరు అయ్యారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం సీఐటీయూ, సీపీయం, సీపీఐ, తదితర పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలు మిన్నంటాయి. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా నినాదాలు చేశారు. ప్రధాన రహదారులపై రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టారు.

వివరాలు 2 లో..

2లో...



## ఎన్నికల ఏర్పాట్లలో యంత్రాంగం తలమునకలు

- ఓటర్ల తుది జాబితా విడుదల
- కొనసాగుతున్న అధికారుల బదిలీలు
- పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

ప్రభాతవార్త, సూర్యాపేట : లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పనుల్లో తలమునకలు అయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెండు లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. నల్లగొండ, యాదాద్రి భువనగిరి లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో అధికార యంత్రాంగం కొద్ది రోజులుగా ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మార్చి మొదటి వారంలో నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తుండడంతో ఈ లోపే ఎన్నికల నిర్వహణ పనులన్ని పూర్తి చేసే దిశగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆయా జిల్లా కలెక్టర్‌ల పర్యవేక్షణలో అధికారులు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వసతుల కల్పన, ఈవీఎంల ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి సారించారు.




- 15 రోజుల కిందట ఆగిన చెల్లింపులు
- అరిగోసలు పడుతున్న అన్నదాతలు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

### ముఖ్యమంత్రి ఆదేశించినా ..

## ముందుకు కదలని రైతుబంధు సాయం

గుండాల, ప్రభాతవార్త : రైతులందరికి సకాలంలో రైతు బంధు సాయాన్ని రైతుల ఖాతాలో జమ చేయాలని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి రెండు మాసాలు గడిచిపోతున్నా అధికారుల అలసత్వంతో మొక్కుబడిగా నిధులు సర్దుబాటు జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సీజన్ గడిచిపోయి పంట చేళ్ళు చిరుపొట్టదశకు వచ్చిన ప్రభుత్వం నుండి సానుకూల స్పందన ఆశించిన స్థాయిలో కరవడంతో అన్నదాతలు పడుతున్న అరిగోసలు అన్ని ఇన్ని కావు .. గత ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు బ్యాంకర్ల కొర్రీలతో వచ్చిన నిధులు వచ్చినట్లే అనేకమంది రైతుల ఖాతాలో జమకు నోచుకోకుండానే తిరిగి ప్రభుత్వానికి వెళ్లడంతో బాధిత రైతులు నెత్తి నోరు బాధుకుంటున్నా పట్టించుకునే నాదుడే కరువయ్యారు.

2వ పేజీలో...

60 రోజులు గడుస్తున్నా 50 శాతం దాటని రైతుబంధు నిధులు

రూ.304 కోట్లకు ... కేవలం రూ.112 కోట్లే జమ

## ఏసిబికి చిక్కిన ఆసుపత్రి సూపరింటెండెంట్

### రూ. 3లక్షల లంచం డిమాండ్

నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: ఇటీవల కాలంలో లంచం డిమాండ్ చేస్తున్న కేసుల్లో పలువురు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అరెస్టు అవుతున్న ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా మరో అవినీతి అధికారి ఏసిబి వలకు చిక్కాడు  పక్కాగా సమాచారం అందుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు సదరు అధికారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ. 3లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన నల్లగొండ జిల్లాలో చోటుచేసుకుంది. డాక్టర్ లచ్చు నాయక్ నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



2లో...

# సార్వత్రిక సమ్మె సంపూర్ణం

మొదటి పేజీ తరువాయి

వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల కేంద్రాల్లో సార్వత్రిక సమ్మె చేపట్టిన ఆందోళనలు, మిన్నంటాయి. కేంద్ర ప్రభుత్వ విధానాలతో కార్మికులు, రైతులు మధ్యతరగతి ఉద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కనీస వేతనాలు లేక ఉద్యోగ భద్రత కల్పించక ఏండ్ల తరబడి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల కాలంలో ఆదాయ పన్ను స్లాబ్‌లను సవరించలేదని ఆరోపించారు. వేతన జీవోలపై ఆదాయపన్ను భారాన్ని అధికంగా మోపి కార్పొరేట్‌లకు మాత్రం పనుల్లో రాయితీలు కల్పించారని నాయకులు విమర్శించారు. రాయితీ పరిమితిని పెంచాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మె గ్రామీణ భారత్‌బంద్‌కు మద్దతుగా ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో సంఘీభావ ర్యాలీలు, నిరసనలు తెలిపారు. సమ్మె శిభిరాలను సందర్శించి సంఘీభావం తెలిపారు. ఉపాధ్యాయులు సైతం పెద్ద ఎత్తున సమ్మెకు మద్దతు ప్రకటించారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రాల్లో సైతం కార్మికులు, కర్షకులు, పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసించారు. సూర్యాపేటలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో గ్రామీణ భారత్‌బంద్ చేపట్టారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని నాయకులు విమర్శించారు. కార్మికులకు, 8 గంటల పనివిధానాన్ని రద్దు చేసి 12 గంటల పనివిధానాన్ని అమలులోకి తెచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.






ఢిల్లీలో రైతుల ఆందోళన విరమణ సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల్లో సైతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి రూ.2లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఒక్కొక్క కూలీకి రూ.200ల రోజుల పనిదినాలు కల్పించి రోజుకు రూ.1600 కూలీ ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ మతతత్వ విధానాలను సైతం వ్యతిరేకిస్తూ సార్వత్రిక సమ్మె చేపట్టారు. పెద్ద ఎత్తున నాయకులు, కార్మికులు, రైతులు, కర్షకులు పాల్గొన్నారు.

# ఏసిబికి చిక్కిన ఆసుపత్రి సూపరింటెండెంట్

మొదటి పేజీ తరువాయి

ఔషదాల సరఫరా టెండర్ కోసం రాపోలు వెంకన్న అనే వ్యాపారి నుంచి రూ.3 లక్షలను లంచం డిమాండ్ చేశాడు. ఔషదాల బిల్లులు చెల్లించేందుకు ఖచ్చితంగా లంచం ఇవ్వాల్సిందేనని లచ్చునాయక్ ఇబ్బంది పెట్టడంతో ముందుగానే ఏసిబి అధికారులను రాపోలు వెంకన్న ఫిర్యాదు చేశారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్‌లో నివాసం ఉంటున్న డాక్టర్ లచ్చు నాయక్ ఇంట్లో డబ్బులు ఇవ్వాని ఏసిబి అధికారులు పథకం వేసి వెంకన్నను పంపించారు. మెడికల్ డిస్ట్రిబ్యూటర్ రాపోలు వెంకన్న ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటెండ్ డాక్టర్ లచ్చునాయక్‌కు డబ్బులు ఇస్తుండగా రైడ్ చేసిన ఏసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. డబ్బును స్వాధీనం చేసుకోవటంతో పాటు సదరు అధికారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించనున్నారు. ఈ సందర్భంగా రాపోలు వెంకన్న మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి గత 2 సంవత్సరాలుగా మెడిసిన్ సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. కొన్నాళుగా సూపరిండెంటెండ్ 10శాతం కమీషన్ తీసుకుంటున్నారని ఇటీవల ఎక్కువ కావాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. నెల రోజుల క్రితం రూ. లక్ష లంచంగా ఇచ్చారని మరల నాలుగు రోజుల క్రితం మరో రూ. 3లక్షలు డిమాండ్ చేయడంతో ఏసిబి ఆశ్రయించినట్లు వివరించారు.

## మోడీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు విడనాడాలి : రణపంగ కృష్ణ




**పెన్‌పహాడ్, 16ఫిబ్రవరి, ప్రభాతవార్త:** మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు విడనాడాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు రణపంగ కృష్ణ కోరారు. శుక్రవారం దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో సిపై, సిపిఎం, సిఐటియు రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక చట్టాలను కాలరాసే విదంగా 49 కార్మిక చట్టాలను 4 కోడ్‌లు చేసి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని, హక్కులను కాలరాస్తుందని, వెంటనే చట్టాలను రద్దు చేయాలని, వివిద సంస్థలలో పని చేసే కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్‌లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్ల సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు దనియాకుల శ్రీనివాస్, వ్యకాస సంఘం మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు, కార్మికులు సరస్వతి, మానస, దుర్గాదేవి, మంగ ,బాష, రమణ, వెంకటరమణ, రాణి, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల ఏర్పాట్లలో యంత్రాంగం తలమునకలు

మొదటి పేజీ తరువాయి

ఒకవైపు రాజకీయ పక్షాలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు టికెట్ల కేటాయింపులో తలమునకలు కాగా .. మరోవైపు అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణ పనుల్లో నిమగ్నమయ్యారు. ఇప్పటికే వీవీ ప్యాడ్స్ మొదటి విడత తనిఖీ కార్యక్రమం ఈ నెల 5 నుండి 14 వరకు పూర్తి చేశారు. రాజకీయ పక్షాల నాయకుల సమక్షంలో ఓటింగ్ యంత్రాల పనితీరును పరిశీలించారు. మాక్ ఫోల్ కూడా నిర్వహించారు. తర్ఈ బృందాలైన ఎన్‌సీసీ, ఎఫ్‌ఎఫ్‌టీ, ఎస్‌ఎస్‌టీ, వీవీటీ, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించి శిక్షణ కూడా ఇచ్చారు. ఎన్నికల నిర్వహణ పనులు కొనసాగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఓటర్‌ల తుది జాబితాను ఈ నెల 8న విడుదల చేశారు. 2024 జనవరి 01 వరకు 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు నమోదు అవకాశాన్ని కల్పించి తుది జాబితాను విడుదల చేశారు. సూర్యాపేట జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 9,96,244 మంది ఓటర్లు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 566 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 4,53,817 మంది ఓటర్లుగా నమోదు అయ్యారు. నల్లగొండ జిల్లాలో 1,766 పోలింగ్ కేంద్రాలు ఉండగా 14,70.058మంది ఓటర్లు నమోదు అయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3,533 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఈ మేరకు అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తూ వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్, మంచినీటి సౌకర్యంతో పాటు సీసీ కెమెరాల ఏర్పాటు, తదితర అంశాలను పరిశీలిస్తూ ఈ కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. జిల్లా స్థాయిల్లో ఎన్నికల యంత్రంగానికి శిక్షణ ఇచ్చారు. నియోజకవర్గాల స్థాయిల్లో శిక్షణ ఇవ్వాల్సి ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. నల్లగొండ లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో మిర్యాలగూడ, నల్గొండ, దేవరకొండ, నాగార్జునసాగర్, సూర్యాపేట, హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఆలేరు, నకిరేకల్, ఇబ్రహీంపట్నం, భువనగిరి, జనగామ, మునుగోడు నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాల్లో అధికార యంత్రాంగం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే నాటికి ఏర్పాట్లన్ని పూర్తి గావించి ఎన్నికలకు సమాయత్తం అవుతున్నారు. అదేవిధంగా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అధికారుల బదిలీలు కూడా కొనసాగుతున్నాయి. ఇప్పటికే తహసిల్దార్‌లు, ఎంపీడీవో, ఆర్డీవో, డీపీవో, సీఈవో, డీఎస్పీ, సీఐ, ఎస్సై, మున్సిపాలిటీ కమీషనర్‌లు, డీఆర్‌డీవోలను బదిలీ చేశారు. కొత్త జిల్లాల్లో పనిచేస్తున్న అధికారులను జరగబోయే ఎన్నికల దృష్ట్యా ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కూడా బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఇంకా బదిలీలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒకవైపు బదిలీలు, మరోవైపు అధికారులు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు చేస్తుండడంతో సంధ్యమైనంత తొందరలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్డ్ విడుదల అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో ఒకవైపు అధికారులు, మరోవైపు రాజకీయ పక్షాల నాయకులు సైతం ఎన్నికలకు సమాయత్తం అవుతున్నారు.

# ముఖ్యమంత్రి ఆదేశించినా ..

మొదటి పేజీ తరువాయి

గతంలో తీసుకున్న పంట రుణాలు తిరిగి చెల్లించాల్సిందే అంటూ బ్యాంకర్లు ఒకవైపు లీగల్ నోటీసులు పంపుతుండడంతో పాటు తీవ్ర ఒత్తిళ్ళకు గురి చేస్తున్న తరుణంలో కనికరం చూపే నాధుడే కరువయ్యారు. తమ గోస ఎవరికి చెప్పుకోవాలో తెలియక బక్కచిక్కిన ఒక్క రైతులు తమ గ్రామాల్లో ఉసురుమంటున్నారు. ఇదిలా ఉండగా నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఏకకాలంలో బ్యాంకులో తీసుకున్న పంట రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని, ఇచ్చిన హామీ మేరకు పటీ పడి గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ రైతాంగం బ్యాంకుల నుండి పంట రుణాలు పొందారు. రుణమాఫీపై రెండు నెలలు గడిచిపోతున్న ప్రభుత్వం స్పష్టతనివ్వకపోవడంతో తిరిగి రుణాలు చెల్లించిన రైతులకు పంట రుణాలను ఇవ్వడానికి బ్యాంకర్లు సవా లక్ష కొర్రీలు పెడుతున్నారు. చేతిలో చిల్లి గవ్వలేక అప్పులు పుట్టక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ అరిగోసలు పడుతున్న అన్నదాతలకు బాసటగా నిలవాల్సిన అధికార యంత్రాంగం సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రుణమాఫీ నిధులు విడుదలపై స్పష్టత లేక ఒకవైపు ప్రభుత్వం సీజన్ ముందే విడుదల చేయాల్సిన రైతు బంధు సాయం నిధులు సైతం మొక్కుబడిగా రైతుల ఖాతాల్లో జమ చేస్తుండడంతో నిత్యం రైతు బంధు నిధుల కోసం బ్యాంకుల చుట్టూ రైతులు చెప్పులు అరిగేలా తిరగాల్సిన దుస్థితి గ్రామీణ ప్రాంతాల్లో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీపై స్పష్టత నివ్వడంతో పాటు సేద్యానికి కావాల్సిన పెట్టుబడులను తెచ్చుకునేలా సకాలంలో రైతు బంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి బాసటకు నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ఇలా ఉంటే చేతిలో చిల్లి గవ్వలేక పెట్టుబడి లభించక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ అన్నమో రామచంద్ర అంటున్న అన్నదాతల గోస తీరక నిత్యం బ్యాంకుల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సిన దుస్థితి నెలకొన్నా కనికరం చూపే నాధుడే కరువయ్యారు. అదును దాటి సీజన్ గడిచిపోతున్నా రైతు బంధు నిధులు సకాలంలో జమకు నోచుకోకపోతుండడంతో నిత్యం బ్యాంకుల చుట్టూ కర్షకులు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన బ్యాంకుల సమావేశంలో సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి బకాయి రుణాలను వసూలు చేయాల్సిందేనని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో బ్యాంకర్లు తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించాల్సిందని లీగల్ నోటీసులు పంపుతున్నారు. ప్రభుత్వం అందియాల్సిన రైతు బంధు సాయం నత్తడనకనే సాగుతోంది. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు బంధు స్థానంలో రైతు భరోసా పేరుతో ఏడాదికి ఎకరాకు రూ.15వేలు పెట్టుబడి సాయంగా అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కాగా ప్రస్తుతం గతంలో కేసిఆర్ సర్కారు ఇచ్చిన మాదిరిగానే ఎకరాకు రూ.10వేల చొప్పున మాత్రమే పంపిణీ చేస్తుంది. అది కూడా గత రెండు నెలల కింద పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన నీటిగా 50 శాతం రైతులకు సైతం నిధులను రైతుల ఖాతాలో జమ చేయలేకపోయినట్లు తెలుస్తుంది. యాసంగి పెట్టుబడి కింద ఎకరానికి రూ.5వేల చొప్పున రైతు ఖాతాల చేమ చేస్తుంది. యాద్రాద్రి భువనగిరి జిల్లాలో 271590 మంది రైతులకు గాను రూ.304.78 కోట్లు జమ చేయాల్సి ఉంది. అయితే, ఇప్పటి వరకు 181063 మంది రైతులకు రూ.112.10 కోట్లు జమ చేసినట్లు తెలుస్తోంది. రైతు బంధు సాయం నత్తనడకన సాగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతునానరు. రోజు తమ సెల్‌ఫోన్‌లో మెసేజ్ చెక్ చేసుకుంటున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వచ్చే వాణాకాలం నుండి రైతు భరోసా కింద ఎకరానికి రూ.15వేల చొప్పున డబ్బులు జమ చేయనున్నట్లు పేర్కొంది. దీనికి సబంధించిన విధి విధానాలను ఖరారు చేయలేదు. గత ప్రభుత్వం ఏడాదికి రెండు పంటలకు రూ.10వేలు పెట్టుబడి సాయం అందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా మర రూ.5వేలు కలిపి ఇచ్చేందుకు నిర్ణయించింది. కాగా ప్రస్తుత మాత్రం పాత పద్ధతిలోనే రైతు బంధు సాయం పంపిణీకి కొత్త ప్రభుత్వం పచ్చ జెండా ఊపి 2 నెలలు గడిచిపోతున్న నేటికి మూడు ఎకరాల దాటిన రైతులకు రైతుబంధు నిధులు బ్యాంకుల్లో జమకు నోచుకోకపోతుండడంతో నిత్యం బ్యాంకుల చుట్టూ పలువురు రైతులు తిరుగుతూనే ఉన్నారు. ఏ రైతుకు ఎన్ని ఎకరాల వరకు ఏ రోజు జమ చేస్తున్నారో స్పష్టత ఇచ్చే నాధుడే కరువడంతో బక్క చిక్కిన రైతులు దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వ హయాంలో రోజుకు ఎకరం చొప్పున పెంచుతూ 15 రోజుల్లో రైతు బంధు సాయం నిధులను రైతుల ఖాతాలో జమ జరుగుతుండేది. అది కూడా ఎన్ని ఎకరాలు ఉన్న అంత మొత్తంలో ఎకరానికి రూ.5వేల చొప్పున ప్రభుత్వం రైతు బంధు నిధులను సదర్ రైతు ఖాతాలో జమ చేస్తుండేది. డిశంబర్ 11న రైతు బంధు సాయం నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతున్నట్లు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేసి నెల రోజులు గడిచిపోతున్న 3 ఎకరాల లోపు భూములు కలిగిన రైతులకు రైతు బంధు సాయం నిధులు పూర్తిగా జమకు నోచుకోకపోవడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు రూపాయలు రూ.2లక్షల రుణమాఫీపై స్పష్టత ఇవ్వడంతో పాటు రైతు బంధు సాయం నిధులను సకాలంలో ఏ మేరకు రైతుల ఖాతాలో జమ చేస్తారో వేచి చూడాల్సిందే.

# కార్మికుల కడుపు కొట్టి కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోదీ

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 16:



కార్మికుల సంక్షేమ చట్టాల సవరణ చేసి కార్మికుల కడుపు కొట్టి కార్పోరేట్ సంస్థలకు మోదీ దోచిపెడుతున్నారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి, సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు అవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం హాలియాలో సీఐటీయు అధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి మోదీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాస్తారోకొ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించి సవరణ బిల్లు 2022 ఉపసంహారించుకోవాలన్నారు. కార్మికులకు రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఎలాంటి సంక్షేమాన్ని అమలు చేయక పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని అవేదన వ్యక్తపరిచారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు ఎస్.కె. బషీర్, అన్వర్, నరేష్, రమేష్, చిలుముల దుర్గయ్య, రెబెల్లి వెంకటేశ్వర్లు, పొదిల వెంకన్న, సుధాకర్, కేతేపల్లి సైదులు, యాదయ్య, ఏసుబు, జానీమియా, కట్నం వెంకటయ్య, సైదుసేన్, సుధాకర్, రవినాయక్, పరుశు, శంకర్, జాను తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వానికి దేశవ్యాప్త సమ్మె చెంపపెట్టు

చౌటుప్పల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఏక కాలంలో దేశ వ్యాప్తంగా సమ్మె చేయడం మోడీ ప్రభుత్వానికి చెంప పెట్టని కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం కార్మిక, యువజన, విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన, దేశ వ్యాప్త సమ్మె చౌటుప్పల్‌లో విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా పలువురు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు పొట్టగొట్టే విధంగా నాలుగు లేబర్ కోడులుగా విభజించి అన్యాయం చేయాలని చూస్తుందని కార్పోరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ పేద ప్రజల హక్కులను హరించే విధంగా వ్యవహారిస్తుందన్నారు. అనతరం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించి ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, గడ్డం



వెంకటేశం, కురుమిద్దె శ్రీనివాస్, పిల్లి శంకర్, పగిళ్ల మోహన్‌రెడ్డి, చీరిక సంజీవ రెడ్డి, అలివేలు, నందీశ్వర్, బత్తుల దాసు, బండారు నర్సింహా, గాలయ్య, మాంద్ర శ్రీను, యాదయ్య, శివకుమార్, డిల్లీ మాధవరెడ్డి, బాత రాజు లింగస్వామి, మైలారం వెంకటేశం, శివశంకట్, రాజశేఖర్, సురేష్, శ్రీను, బోరెం కలమ్మ, కస్తూరి ప్రమీల, నర్స మ్మ, యాదమ్మ, యాట నరాఇ్సంహా, సత్తయ్య, బోయ యాద్యయ, మదార్ తదితరులున్నారు.

# మోడీ కార్పోరేట్ విధానాలను తిప్పి కొట్టాలి

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తుందని సిఐటియు జిల్లా నాయకులు దోనూరి నర్సి రెడ్డి ఆరోపించారు. నారాయణపురంలో కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. రాచకొండ కృష్ణ, చిలువేరు అంజయ్య, లింగస్వామిల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆదాని, అంబానీలకు కొమ్మూ కాస్తూ మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యఓక్రమంలో దోడ యాదిరెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, మారయ్య, అంజయ్య, నర్సింహా, సావిత్రి, చింతకింది చంద్రమ్మ, ఏర్పుల సైదులు, వెంకటేశం, భిక్షపతి, యాదయ్య, ఉస్మాన్, శంకరయ్య, రాములు, శంకర్, యాదగిరి, రానమ్మ, పుష్పలత, కవిత, చుక్క మారయ్య తదితరులున్నారు.

# పుట్టపాకలో ఘనంగా స్వపరిపాలన వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను చిన్నారులు కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఒకరోజు పాటు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాద్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా విద్యార్థినీ, విద్యార్థులు చక్కటి ప్రతిభ కనపర్చి వేడుకలను నిర్వహించుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు విమల అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్.ప్రేమలత, పద్మావతి, సంతోషకుమారి, సునిత, రంగారెడ్డి తదితరులున్నారు.

# విద్యార్థినుల హత్యపై ప్రభుత్వం స్పందించాలి: బీఎస్‌పీ

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 16:



సాంఘీక సంక్షేమ హాస్టల్లో విద్యార్థినుల హత్యపై జన్నాడ బాధితులపై జరిగిన దాడి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ తక్కెళ్లపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీఎస్‌పీ నియోజవర్గ అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భువనగిరి, సూర్యపేట సాంఘీక సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థినుల వరుస హత్యల విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిని సస్పెండ్ చేసి రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సాంఘీక సంక్షేమ హాస్టల్‌కు ఒక సైకాలజిస్ట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా జన్నాడలో అర్ఎస్ఎసన గుండాలు చర్చికూలిగొట్టి దళిత, మైనార్టీలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి కుక్కముడి ముత్యాలు, జిల్లా మధు, తరి రవి, శేఖర్, లక్ష్మయ్య, శంకర్, ప్రసాద్, రమణతదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపిడివోగా సుజాత

చింతపల్లి,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల నూతన ఎంపిడివోగా పి.సుజాత బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న రాజు కోదాడకు బదిలీకాగా, సంగారెడ్డిలో పని చేస్తున్న సుజాత బదిలీపై ఇక్కడకి వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎంపిడివోకు కార్యాలయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ఎంపిడివో సుజాత మాట్లాడుతూ మండల అభివృద్ధికి, మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అన్నివిధాల కృషి చేస్తానని అన్నారు.



# కన్నుల పండుగగా శివభక్త మార్యండేక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ శివభక్త మార్యండేక స్వామి దేవాలయంలో 38వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలను శుక్రవారం కన్నుల పండగగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో శ్రీశ్రీశ్రీ భద్రావతిదేవి భావనారుషి స్వామి వార్ల కల్యాణ మహోత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఉత్సవాలకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన న్దదానాన్ని ఆయన ప్రారంభించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు గోశిక నర్సింహా-వెంకటలక్ష్మీ , మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్, బొడిగె బాలక్రిష్ణ, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, బొబ్బిళ్ల మురళి, బడుగు మాణిక్యం, గోశిక రవీందర్, గోశిక వినయ్, గోశిక స్వామి, అంజయ్య, గుర్రం పాండురంగం, లక్ష్మయ్య, గోశిక బాలనర్సింహా, బడుగు బాలరాజు, గోశిక బాలరాజు, పెద్ద క్రిష్ణ, బడుగు జయప్రకాష్ తదితరులున్నారు.

# 25 వరకు బస్సులు రద్దు

కోదాడ రూరల్,ప్రభాతవార్త:

మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా కోదాడ డిపో పరిధిలో నడపబడుచున్న సర్వీసులు దొండపాడు, కేశవాపురం, వెలిదండ, యాతవాకిళ్ళ, నరసింహుల గూడెం, మట్టపల్లి ఈనెల 25వరకు రద్దు చేయబడినవని, సహకరించగలరని డిపో మేనేజర్ డి.శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# అంత్యక్రియల అనంతరం భోజనాలు పంపించిన బుసిరెడ్డి పౌండషన్

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 16:



హాలియా మున్సిపాలిటీ సాయిప్రతాప్‌నగర్‌కు చెందిన దూదిపాల వినీత (70) మృతి చెందగా, కుటుంబం అర్థిక ఇబ్బంది ఉన్నందున విషయం తెలుసుకున్న బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శుక్రవారం అంత్యక్రియల అనంతరం భోజనాలను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అర్థికంగా ఇబ్బందిపడే నిరుపేద కుటుంబానికి బుసిరెడ్డి పౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. అహంబ్రహ్మాస్మి భావనతో నాలో దైవత్వాన్ని అలవరుచుకొని దానధర్మాలు చేస్తున్నట్లు తలిపారు. సహాయం కోసం 9581742356 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో కార్మికుల సమ్మె

**నడిగూడెం, ప్రభాతవార్త :**
కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా మండలం కేంద్రమైన నడిగూడెంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మికులు శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారిపై కొంత సేపు రాస్తారోకో చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... రైతు కార్మిక చట్టాలను వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలతో కార్మిక లోకం నష్టపోతుందన్నారు. సమగ్ర చట్టాలు అమలు చేయకపోవడం అన్యాయమని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా



సహాయ కార్యదర్శి బెల్లం కొండ సత్యనారాయణ, సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, నాయకులు శ్రీనివాస్, కృష్ణయ్య, వీరాంజ నేయులు, లతిబాబు, శ్రీను, తిరుమలి, పెద వెంకన్న, మహబూబ్, కోటయ్య, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుల నిరసన

**నడిగూడెం, ప్రభాతవార్త :**



దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల యూటీఎఫ్ అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్ మాట్లాడుతూ .. సీపీఎస్ రద్దు చేయాలని, ఆదాయ పన్ను స్లాబ్‌లను మార్చాలని, రాయితీల పరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. జీఎస్టీ తగ్గించాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరిని దగ్గర చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శౌరి, రమేష్, ప్రకాష్‌రెడ్డి, అక్షపతి, మీరా, ఒంకారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు కదం తొక్కిన కార్మిక సంఘాలు

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**
ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ పరుస్తున్న కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మెడలు వంచి కార్మిక, కర్షక హక్కులను సాధిస్తామని కోదాడ అఖిలపక్షం నాయకులు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో సార్వత్రిక సమ్మెలో భాగంగా గ్రామీణ భారత్ బంద్ చేపట్టి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు, ఐఎన్టీయూసీల ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు వందలాది మంది కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఐక్య కార్మిక, రైతు సంఘాల నాయకులు వక్కవంతుల కోటేశ్వరరావు, బుర్రి శ్రీరాములు, దొడ్డా వెంకటయ్య, పారసీతయ్య, షేక్ లతీఫ్‌లు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక



ప్రజావ్యతిరేక విధానాలకు నిరసన చేపడుతున్న సమభవిష్యత్‌లో మరెన్నో పోరాటాలకు నాంది పలుకాలన్నారు. రైతు కూలీల కోసం స్వామినాథ కమిటీ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె సందర్భంగా కోదాడలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు బంద్ చేయించారు. ఆర్టీసీ బస్సులు నిలిపివేశారు. ఎర్ర జెండాలతో నిర్వహించిన ర్యాలీతో పట్టణంలో ఎరుపెక్కి పోయింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్, పోతురాజు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవు దొడ్డి ధనమూర్తి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు, ఎన్.రాధాకృష్ణ, ఐఎఫ్‌టియు నాయకులు అచ్యుతరావు, వి.నరసింహారావు, కిసాన్ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాతంగి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చిత్రపటం బహూకరణ

**నడిగూడెం, ప్రభాతవార్త :**



నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జి.అజయ్‌కుమార్‌ను శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఆయన బహూకరించారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డా.కత్తి వెంకటేశ్వర్లు, పర్వతాలు, శ్రీధర్, ఈశ్వర్, వెంకటేశ్వర్లు, రవికృష్ణ, శాంతయ్య, నాగరాజు, సాంబయ్య, శ్రీనివాస్, అంబేద్కర్, కోటయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలి

**అనంతగిరి ప్రభాతవార్త:**
కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కు తీసుకోవాలని సిపిఎం అనంతగిరి మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామీణ భారత్ బంద్ కార్మికుల సమ్మె సందర్భంగా అనంతగిరి మండలంలో బంధు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తైన రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని వారన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు అన్ని కార్మిక సంఘాలు ఐక్య ఉద్యమాలు చేస్తాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు



జుట్టుకొండ వీరయ్య, కొండమడుగు వెంకటేశ్వర్లు, షేక్ కబీర్దాస్, శ్రీను, మన్యం వెంకటేశ్వర్లు, దేవత, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## భారీగా సిపిఐ పార్టీలో చేరికలు

**చిలుకూరు,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**



మండలంలోని జెర్రిపోతులగూడేం గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ నంద్యాల రామిరెడ్డి నాయకత్వంలో సుమారు 100 కుటుంబాలు శ్రీ కనకదుర్గమ్మ జాతర సందర్భంగా శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సమక్షంలో సిపిఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గన్నా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసి పూర్వవైభవం తీసుకరావాలని పిలుపునిచ్చారు. గ్రామ శా ఖ అధ్యక్షుడు కాంపాటి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,రైతుసంఘం నాయకులు దొడ్డా వెంక టయ్య, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, దనుంజయ్ నాయుడు, రెమిడాల రాజు,కొండా కోటయ్య,ఎస్‌కె సాయిబెల్లి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కనకదుర్గమ్మ జాతర

**చిలుకూరు,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**



మండలంలోని జెర్రిపోతులగూడేం గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ జాతర శుక్రవారం వైభవంగా జరిగింది. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో కోలాటప్రదర్శన నిర వ్హించి సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయితి దగ్గరలో వేర్వేరుగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలు వలువురిని ఆకట్టుకున్నాయి. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సురబి రాంబాబు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## అక్రమంగా నిలువచేసిన 140 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**



140 క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన మండల పరిధిలోని నెమలిపురి కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం నెమలిపురి కాలనీలో చింతా రెడ్డి కోటిరెడ్డి అనే వ్యక్తి పాత ఇంట్లో సుల్తానీ రాంబాబు అనే వ్యక్తి అక్రమంగా 350 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచారని నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ అనిల్ రెడ్డి తన సిబ్బందితో దాడులు చేయగా ప్రజా పంపిణీ బియ్యం కలిగి ఉండగా స్వాధీనం చేసుకొని సుమారు 140 క్వింటాల బియ్యం ఉన్నట్లు తెలిపారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కోదాడ రూరల్ ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపారు.

## మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు వసతులు కల్పించాలి

మఠంపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



మండలకే ంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులు వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వసతుల కల్పనకు అధికారులు కృషి చేయాలని ఎన్ఎస్‌యు ఐ మంఠపల్లి మండల అధ్యక్షుడు అన్నారు. శు క్రవారం ఆయన పాఠశాలను సందర్శించి వసతుల విషయంలో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మంచి నీటిసౌకర్యం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, హాస్టల్‌లో రూంలకు డోర్లు లేక అన్నం కూడా సరిగా వండటం లేదని, గదులలో ఫ్యాన్లు, బాత్‌రూంల నిర్వహణ సరిగ్గా లేదని, వసతుల విషయంలో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాలను సందర్శించి వసతుల కల్పనకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లచ్చీరాం, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 30 క్వింటాళ్లు పిడిఎస్ బియ్యం పట్టివేత

శాలిగౌరారం ప్రభాతవార్త:



శుక్రవారం మధ్యాహ్నం శాలిగౌరారం మండలంలోని మాదారం గ్రామ శివారులో జీఎస్ఆర్ కోళ్ల ఫారంలో అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యం 30 క్వింటాలు పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాలు డిటి జ్యోతి తెలిపారు. పట్టుబడిన బియ్యాను ఎంఎల్ఎస్ పాయింట్ నకిరేకల్ తరలించడం జరిగిందన్నారు. ఈ బియ్యం సరఫరా చేస్తున్న వ్యక్తులు మందడి అంజిరెడ్డి కట్ట ప్రవీణ్ వని తెలిపారు.

## గ్రామీణ భారత్ బంద్ విజయవంతం

శాలిగౌరారం ప్రభాతవార్త:



కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలు పరిష్కరించలేదు. భారత్ వెలిగిపోతుంది. అచ్చేదికు మేక్ ఇన్ ఇండియా విశ్వగురు మోసపూరిత హామీలు ఇచ్చిన ఏమి వరగలేదు. వాటి వైఫల్యాలు కారణంగానే బందుకు పిలుపు ఇవ్వడం జరిగింది. శాలిగౌరారం మండలంలో బంద్ విజయ వంతమైందని రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక తెలిపారు.

## మృతుడికి నివాళులు అర్పించిన దాసరి తిరుమలేష్

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన వంగాల బుద్ధుడు(35) గురువారం సాయంత్రం మృతి చెందిగా వారి పార్థివదేహానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిట్ట సాయికుమార్, దాసరి నవీన్‌కుమార్, కందుకూరి సురేందర్, గడ్డం చెంద్రయ్య, కందుకూరి యాకులు, జిట్ట లక్ష్మయ్య, కందుకూరి నర్సింహ, బుషిపాక ఎలెందర్, కందుకూరి నర్సింహ, పందుల యాదగిరి, అజయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బంద్ విజయవంతం

నాగారం ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో చేపట్టిన కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమం విజయవంతమైంది. బంద్ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు నాగారం ఎక్స్ రోడ్డులో సూర్యాపేట-జనగాం జాతీయ రహదారిపై ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య, సీపీఎం పార్టీ మండల అధ్యక్షుడు కడియం కుమార్‌లు మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఢిల్లీలో ధర్నా చేస్తుంటే కంఏద్ర ప్రభుత్వం వారిపై టియ్యర్ గ్యాస్ ప్రయోగించడం హేయమైన చర్యని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఎం, సిఐటియు నాయకులు యానాల సుధాకర్ రెడ్డి, అనంతుల మల్లయ్య, సంపేట కృష్ణమూర్తి, కడారి సైదులు, దేవరకొండ యాదగిరి, దంతోలు ధనంజయ, గణేష్, భాస్కర్, జానీ, లింగయ్య, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

**-ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని ర్యాలీ**

రాష్ట్ర ప్రభుత్వం ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ



శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆశలకు ఫిక్స్‌డే వేతనం వెంటనే అమలు చేసి, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. అర్హత కలిగిన వారిని ఏఎన్ఎంలుగా గుర్తించాలన్నారు. ఆశ వర్కర్ల ర్యాలీకి సీపీఎం పార్టీ మద్దతు ప్రకటించటింది. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు నాతి జయమ్మ, యానాల విజయలక్ష్మి, రాంబాబు, రేణుక, సుజాత, నాగలక్ష్మి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల పరామర్శ

**-రూ.10వేలు ఆర్థిక సహాయం**

మాడ్గులపల్లి ప్రభాతవార్త:

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మాడ్గులపల్లి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సింగం శివ, బాబాయి సింగం అంజయ్య కుటుంబ సభ్యులను శుక్రవారం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పరామర్శించారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తక్షణ సహాయంగా రూ.10వేలు ఆర్థిక సహాయం అంద జేశారు. మృతుడు భారతీయ రాష్ట్ర సమితి సభ్యత్వం పొంది ఉండటంతో జీవితబీమా నుండి రూ.2లక్షల ప్రమాద బీమాను అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మాజీ జడ్పీటీసీ తండు సైదులు గౌడ్, సీనియర్ నాయకులు లోడంగి గోవర్ధన్, కందుల లక్ష్మయ్య, కందిమళ్ళ



నరేందర్ రెడ్డి, వనపర్తి నాగేశ్వర్‌రావు, నంధినేని జనార్ధన్ రావు, తండు నర్సింహ, తగుళ్ళ, మాజీ సర్పంచ్ సింగం శివ, గడ్డం ప్రభాకర్ రెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి, గడ్డం భాస్కర్ రెడ్డి, ఎర్ర మాధవ వెంకటరెడ్డి, ఎర్రమాద సైదిరెడ్డి, పుల్లెంల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు విడనడాలి



**-రొండి శ్రీనివాస్**

మాడ్గులపల్లి ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు వీడనాడి నల్లచట్టాలను రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్‌ని శుక్రవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు పుల్లెంల శ్రీకర్, సిఐటియు మండల కన్వీనర్ ఖమ్మంపాటి పరుశురాములు, ఆశవర్కర్లు, మణెమ్మ, కోటమ్మ, సరిత, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కొండేటి నరసయ్య, లక్ష్మీ నర్సు, రవి, రాజశేఖర్ రెడ్డి, యాదమ్మ, లక్ష్మి, మధ్యాహ్న భోజనం కార్మికురాలు లక్ష్మి హమాలీ, సంఘం కార్మికులు పుల్లెంల రాజు, మార్గుల యాదయ్య, ఐఎన్‌టియుసి నాయకులు టిఆర్ఎస్ కెవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బీజేపీ వ్యతిరేక విధానాలను ప్రజలందరూ ప్రతిఘటించాలి

మోత్కూర్ ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలందరూ ప్రతిఘటించాలని, కార్పొరేట్, మతతత్వ విధానాలను



వ్యతిరేకించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి ప్రజలను కోరారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా వ్యవసాయ మార్కెట్ నుండి పాత బస్టాండ్ వరకు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సామ శ్రీనివాస్ రెడ్డి, లారీ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు దొండ నాగరాజు, గౌరవ అధ్యక్షులు కొంగరి నరసింహ, కప్పే మచ్చగిరి, ఉపాధ్యక్షులు గుంటి ఉపేందర్, రైస్ మిల్ అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి, అంగన్వాడీ ఆయాలు సిహెచ్.నర్మదా, అలివేలు, పిచ్చమ్మ, రేణుక, సామ వెంకట్ రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల జోడో యాత్రను విజయవంతం చేయాలి: పేరాల ప్రవీణ్

నాగారం ప్రభాతవార్త:

రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఫిబ్రవరి 21 నుండి ప్రారంభమయ్యే మాదిగల జోడో యాత్రను విజయవంతం చేయాలని మాదిగ జేఏసీ తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ పేరాల ప్రవీణ



శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మాదిగల పంతం బీజేపీ అంతం అనే నినాదంతో మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి రవి ఆధ్వర్యంలో జోడో యాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ యాత్రను మాదిగలు, మాదిగ ఉప కులాలు కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ జేఏసీ నాయకులు నజీర్ వెంకటేష్, మధు, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి కార్పోరేట్,మత తత్వ విధానాలను ప్రతిఘటిద్దాం

### ....సార్వత్రిక సమ్మెలో నూనె రామస్వామి

**చందంపేట,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్పోరేట్,మత తత్వ విధానాలను ప్రతిఘటించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి మొగిల్ల వెంగయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం చందంపేట మండలం పోలేపల్లి రోడ్డు వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో జరిగిన సార్వత్రిక సమ్మెలో వారు పాల్గొని మాట్లా డుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్పోరేట్,మత తత్వ విధానాలు మానుకోవాలని, పది సంవత్సరాల పాలన రైతాంగ కార్మిక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. భారత్ వెలిగిపోతుందని, అచ్చేదిన్ ఆయేగా,మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత వాగ్దానాలు ఇచ్చిందని, అధికారంలోకి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ,నల్లధనం తెచ్చి ప్రతి భారతీయుడి అకౌంట్లో 10లక్షలు జమ చేస్తామని కల్లబొల్లి మాటలతో మోసం చేసిందని, నిరుద్యోగం గత 50 సంవత్స రాలలో గరిష్టానికి చేరిందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు,సహజ వనరులను కేంద్రప్రభుత్వం కార్పోరేట్‌పరం చేస్తుందని ఆరోపించారు.రైతులు పండించిన పంటలకు ఎంఎస్పీ చెల్లిస్తామని,ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేశారని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఉండేలా చట్టబద్ధత కల్పించాలని డిల్లీలో రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారని,ప్రభుత్వం ఉద్యమాన్ని అణచాలని చూస్తుందని ఆరోపించారు.నిరుద్యోగం , ధరల




పెరుగుదల,పేదరికం పక్కన పెట్టి ఆర్ఎస్ఎస్ తన ఎజెండాను ముందుకు తీసుకెళుతుందని,ప్రజల దృష్టిని మరల్చడానికి ఎన్నో ఎత్తులు వేస్తుందని ,దానిని కార్మిక వర్గం,ప్రజలు గమనించి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి కార్మికవర్గాల హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ నాయకులు అలమోని మల్లయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి లాలయ్య,గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల నాయకులు రామావతన భోజ, నల్ల దేవదాస్, నాగిల ఇద్దయ్య, కూన సందీప్, సంతోష్,జయరాములు, జంగయ్య,అలివేలు,శోభ,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

# నూతన ఎంపిడివోగా ఎల్.అనురాధ

**చండూరు రూరల్,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



చండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి కొత్తగా ఎంపిడిఓ ఎల్ అనురాధ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన ఎంపిడివో యాకూబ్ నాయక్ బదిలీపై వెళ్లారు. సిద్దిపేటలో పని చేసే అనురాధ బదిలీపై చండూరుకు వచ్చారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని, మండలంలో సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.

# ప్రాణాపాయంగా రోడ్డుపై మట్టి

## ..ఆదమరిచామా అంతే సంగతి

**మునుగోడు,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
మండలకేంద్రంలోని షాదిఖానా భవనం పక్కన చౌటుప్పల్ రోడ్డు వెంబడి మిషన్ భగీరథ పైపు పగిలిపోవడంతో గత వారం రోజుల క్రితం సిబ్బంది మరమ్మత్తుల నిమిత్తమై తీసిన మట్టిని ఆర్అండ్‌బి రోడ్డుపై నిర్లక్ష్యంగా సగభాగంలో పోశారు. నల్లగొండ-చౌటుప్పల్ ప్రధాన రహదారి కావడంతో వాహనాల రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్క ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులను పెట్టకపోవడంతో ప్రాణాపాయంగా మారింది.చీకట్లో వాహనాలు ఎదురెదురుగా రావడంతో రోడ్డు మట్టి గమనించ కుండా ఆదమరిచారో అంతే సంగతులను వాహనాదారులు



భయాంధోళన చెందుతున్నారు. సంబందిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న మట్టిని వెంటనే తొలగించి మరమ్మత్తులు చేయాలని, ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు , వాహనదారులు కోరుతున్నారు.

# నూతన ఎంపిడివోగా పూజ

**మునుగోడు,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మునుగోడు నూతన ఎంపిడివోగా కె.పూజ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎంపిడివోల బదిలీల్లో భాగంగా సంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు.గతంలో పని చేసిన ఎంపిడివో ఆర్ భాస్కర్ యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు. పదవి బాధ్యతలు స్వీకరించిన ఎంపిడివోకు కార్యాలయ సిబ్బంది , పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని, మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో స్వరూపారాణి, సూపరిండెంట్ విజయ భాస్కర్ , సీనియర్ అసిస్టెంట్ రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు , కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి - ఎస్ఐ సైదులు





**గరిడేపల్లి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన గరిడేపల్లిలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధలను పాటించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన గరిడేపల్లి ఎస్ఐ ఎరుక సైదులు కోరారు. శుక్రవారం సాయంత్రం ఆయన మండల కేంద్రమైన గరిడేపల్లిలో మిర్యాలగూడ-కోదాడు ప్రధాన రహదారి వెంట ఉన్న అన్ని దుకాణాదారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా రోడ్డు వెంట, పలు దుకాణాల ఎదురుగా ఫ్లాట్‌ఫాంపై నిర్లక్ష్యంగా ఉంచిన వాహనాలను తొలగించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని యిష్టానుసారం రోడ్ల వెంట వాహానాలను నిలపవద్దన్నారు. మెయిన్‌రోడ్డు వెంట ఉన్న ఫ్లాట్‌ఫాంపై ఎవరు ఇకనుంచి వాహనాలను నిలపరాదని తెలిపారు. ఫ్లాట్‌ఫాంలపై వాహానాలను ఉంచడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుందని ప్రజలు,ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన చర్యలు చేపడుతామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి ఫ్లాట్‌ఫాంలపై వాహానాలను నిలిపితే అట్టి వాహ నాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హె చ్చరించారు. ద్విచక్రవాహానాలు నడిపేవారు డ్రైవింగ్ లైసెన్స్,వాహానాలకు సంబంధించిన ఆర్‌సిలు కలిగివుండాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహానాలు నడపాలని కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో ప్రధాన కూడలి వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకుంటామని, కొన్నిచోట్ల బారికేడ్లు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల విషయం లో ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు, ప్రజలు, వాహనచోదకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఏఎస్ఐ రాములు పోలీసు సిబ్బంది ఉన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలి

**మునుగోడు,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలో ఏఐటియుసి, తెలంగాణ రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బండ శ్రీశైలంలు మాట్లాడుతూ నరేంద్రమోడి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో కార్మికులకు ఇబ్బంది పెట్టే చట్టాలను తెచ్చారని,వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసే ప్రయత్నం విరమించుకోవాలని, కార్మికులకు కనీస వేతనం,ఈఎస్ఐ,పిఎఫ్ ,ఎక్స్‌గ్రేషియా తదితర సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వివిద కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు,పాల్గొన్నారు.




# రామాలయం పునర్నిర్మాణం విగ్రహ ప్రతిష్టలకై భారి విరాళాలు

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**
ఏడు దశాబ్దాల క్రితం పట్టణంలో నిర్మించబడిన కోదండ రామాలయం పునర్నిర్మాణం గావించుకొని మార్చి 20న కోదండ రాముని విగ్రహంతో పాటు పలు దేవతామూర్తుల విగ్రహాలు ప్రతిష్టమహ పడుతున్నాయి. ఈ కార్యక్రమానికి పలువురు భక్తులు తమ విరాళాలను అందజేస్తున్నారని ప్రతిష్ట మహోత్సవ కమిటీ తెలిపింది. పట్టణానికి చెందిన సూరే రాఘవరావు 12 లక్షలు ఇమ్మడి సూర్యప్రకాష్ రావు కుమారుడు. ఇమ్మడి రమేష్ 10 లక్షలు నీలా సత్యనారాయణ రూ.10లక్షలు చీదళ్ళ కృష్ణమూర్తి, రూ.10లక్షలు



కాటేపల్లి నరసింహారావు, 10 లక్షలు చెక్క హరిబాబు, రూ.10లక్షలు కాకుమాను శ్రీపతిరెడ్డి విరాళాలను అందజేసినట్లు నిర్వాహ కమిటీ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**చిట్యాల, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మోడీ ప్రభుత్వం సమ్మె హక్కుల్ని కాలరాస్తుందని కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం కమిటి సభ్యులు ఐతరాజు నర్సింహ్మ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు కత్తుల లింగస్వామి, రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు అరూరి శ్రీనివాస్, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, నారబోయిన శ్రీనివాసులు, ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు జిట్ట సరోజ, మేడి సుగుణమ్మ, సిఐటియు నాయకులు పబ్బు స్వామి, నాగయ్య, ఏళ్ల మారయ్య, కడగంచి నర్సింహ్మ, ఏనుగు వెంకట్‌రెడ్డి, సిలివేరు అంజయ్య, బెల్లి యాదయ్య, బరాల స్వామి, బద్దుల రమేష్, జిట్ట స్వామి, నెలికంటి నర్సింహ్మ, గుడిసె లక్ష్మీనారాయణ, లడే రాములు, కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.






## కేతేపల్లి మండల కేంద్రంలో సమ్మె గ్రామీణ భారత్ బంద్

**కేతేపల్లి, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):**



కేతేపల్లి మండల కేంద్రంలో సమ్మె గ్రామీణ భారత్‌బంద్ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ, ఆశా, విఓఏ, ఉద్యోగ, కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొని ప్రదర్శన కేతేపల్లిలో నిర్వహిస్తున్న సిఐటియు మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్, ఆశీర్వాదం, కోటయ్య, సైదులు, ఎల్లమ్మ, రోజా రమణి, రాణి, సరిత, లక్ష్మి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బంద్

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న

**నార్కట్‌పల్లి , ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ మోడీ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో 500 మంది అసంఘటిత రంగ కార్మికులతో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. మండల కేంద్రంలోని అమ్మనబోలు రోడ్డు నుండి బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జాయింట్ ప్లాట్‌ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయినప్పటికీ రైతాంగ, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. కార్మికులు, రైతులు, కూలీలు సాధారణ ప్రజానీకం అర్థం చేసుకుని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గ ప్రజల ఐక్యతను కాపాడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. 2024 పార్లమెంటు ఎన్నికల్లో ప్రజావ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు శ్రామిక ప్రజలను సమన్వయం చేసేందుకు ప్రతి ఒక్కరు సంసిద్ధులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కల్లూరి యాదగిరి గౌడ్, కెవిపిఎస్ నాయకులు దండు రవి, సిఐటియు నాయకులు ఎస్‌కె నన్నే సాబ్, బొల్లెద్దు సైదులు, మంద గోపాల్, లక్ష్మీ, సామ జానకి, మంద గోపాల్, మారయ్య, సంగీత, మంద ఎల్లయ్య, అంజయ్య, సునీత, దేశగాని వెంకన్న, దేశగాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ గ్రామంలో గ్రామీణ భారత్ బంద్

**కేతేపల్లి, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):**



కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలో గ్రామీణ బంద్‌ను జరిపి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ర్యాలీని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన వెంకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, సిఐటియు నాయకులు రాజు కెవిపిఎస్ నాయకులు వంగూరి వెంకన్న గోలి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ గా జయలక్ష్మి

**చిట్యాల, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):** చిట్యాల నూతన ఎంపిడిఓ గా ఎస్‌పి జయలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. చిట్యాలో పనిచేసునతన్న లాజర్ సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి బదిలీపై వెళ్ళారు.



## నూతన డిఎస్‌పిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిట్యాల, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):**



నల్లగొండ డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన కె. శివరామ్‌రెడ్డి, నార్కట్‌పల్లి సిఐకె నాగరాజులను చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిట్టా చంద్రకాంత్, కాకులారపు బొర్ర రెడ్డి, గంటా శ్రీనివాస్‌రెడ్డిలు ఉన్నారు.

## నూతన ఎంపిడిఓ ఉమేశ్

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా కతురోజు ఉమేశ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరం సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ మరియు సిబ్బంది పాల్గొన్నారు



## ప్రత్యక్ష దైవం సూర్యారాధన

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



మానవాళికి ప్రత్యక్షదైవమయిన సూర్యనారాయణస్వామికి ప్రీతికరమైన రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని నెమ్మాని గ్రామంలోని స్ఫూర్తి పాఠశాల ఆవరణలో విద్యార్థుల చేత రామాయణంలోని ఆదిత్య హృదయం పారాయణం రాగయుక్తంగా పాడించి సూర్య నమస్కారాలను చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పొందాల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు నర్సింహ్మ, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

**చిట్యాల, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకంతో ఆటో డ్రైవర్లను ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే ఆటోడ్రైవర్‌ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జాతీయ రహదారిపై నిరసన ప్రదర్శన ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కుక్కల ముత్యాలు, జిట్ట స్వామి, బరాల వెంకన్న, చింత సురేష్, ఆగు అశోక్, కూరెళ్ళ సురేష్, నర్సింహ్మ, తదితరులు పాల్గొన్నారు.




## నూతన ఎండిఓగా బి. శ్రీనివాసులు

**కేతేపల్లి, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):**



నూతన ఎండిఓగా బి. శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేటలో పని చేస్తున్న బి. శ్రీనివాస్ బదిలీపై బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న వై. హరికృష్ణ జోగులాంబ గద్వాల్‌కు బదిలీపై వెళ్ళారు.

## అడీషనల్ ఎస్‌పిని కలిసిన ప్యాక్స్ చైర్మన్ రఘుమారెడ్డి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా నూతన అడీషనల్ ఎస్‌పిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాములు నాయక్‌ను మండలంలోని వెలిమినేడు ప్యాక్స్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.



నల్లగొండ వార్త



## సమావేశ మందిర నిర్మాణ పనులకు శంకుస్థాపన

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి సిఎస్ఆర్ నిధుల నుండి మంజూరైన రూ.12 లక్షలతో చేపట్టే సమావేశ మందిర నిర్మాణ పనులకు శుక్రవారం మున్సిపల్‌చీఫ్‌చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ ప్రారంభించారు. అనంతరం నూతనకంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ సరితను పిహెచ్‌సి సిబ్బంది శాలువాలతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో నేరేడుచర్ల జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, పాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్, మున్సిపల్ కమీషనర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన వెంకటరెడ్డి, నాగయ్య, పాలకవీడు ఎంపిటిసి ఉపేందర్, వైద్యాధికారులు నాగిని, శృతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్, పంచాయి తీరాజ్ ఏఈ మధు, సూపర్‌వైజర్ శ్యాంసుందర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ త్రినాధ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా రధసప్తమి పూజలు



హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం రథసప్తమి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే గోమాతకు గోపూజ కార్యక్రమాన్ని చౌటపల్లి గ్రామస్థులు మల్లు నాగిరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు నిర్వహించారు. అదేవిధంగా శ్రీగోదా వేణుగోపాల భజనబృందం బూరుగడ్డ వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై మనోహరాచార్యులు, యరగాని గోపాలం, మాడ్గుల లింగయ్య, యరగానిగు రవయ్య, గంగసిరి గురవయ్య, బెల్లంకొండ శంకర్, సిబ్బంది గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మినరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్యం వికటించి బాలిక మృతి..

### ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన



**మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** కాలుకు దెబ్బ తగిలిందని చికిత్స కోసం అసుపత్రికి వచ్చిన బాలిక..ప్రాణాలే కోల్పోయింది..అపరేషన్ చేయాలంటూ డాక్టర్ వేసిన ఇంజక్షన్ వికటించడంతో బాలిక మృతి చెందిందని అరోపిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు..అసుపత్రి ఎదుట అందోళన చేపట్టారు. పోలీసులు రంగప్రవేశం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సంఘటన శుక్రవారం పట్టణంలో జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం ఇర్కిగూడెం గ్రామానికి చెందిన దాసరి ఎల్లయ్య జీవనోపాధి కోసం హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. ఇటీవల బంధువుల ఇంట్లో శుభకార్యం కోసం సొంత గ్రామానికి వచ్చిన క్రమంలో ప్రమాదవశాత్తు కూతురు మీనాక్షి(09) కాలికి గాయం కావడంతో మంగళవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీసాయి శ్రీనివాస అర్థోకేర్‌హాస్పిటల్‌కు వైద్యం కోసం వచ్చారు. డాక్టర్ అడ్మిట్ చేసుకొని చికిత్స నిర్వహించారు. పరీక్షల అనంతరం అపరేషన్ చేయాలంటూ వైద్యుడు ఇంజక్షన్ చేశారని, కొద్దిసేపటికి బాలిక అకస్మారస్థితిలోకి వెళ్లడంతో అందోళనకు గురైన డాక్టర్ హడావుడిగా బాలికలను హైద్రాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించాడు. హైద్రాబాద్‌కు వెళుతుండగా..మార్గ మధ్యంలో పరిస్థితి విషయమంగా మారడంతో మరో ప్రైవేట్ అసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించిన కొద్ది సేపటికి బాలిక మృతి చెందిందని తెలిపారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహంతో ముందుగా చికిత్స చేసిన సాయిశ్రీనివాస అర్థోకేర్ అసుపత్రి వద్ద అందోళణకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి వచ్చి అందోళనకారులు, వైద్యులతో చర్చించారు. మృతిరాలి తల్లిదండ్రుల ఫిర్యాదు అధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఆధార్‌కార్డే ప్రదానం

### సూర్యాపేట తపాల సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రతి ప్రభుత్వ పథకాలకు ఆధార్ కార్డే ప్రధానమని సూర్యాపేట తపాలా సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, ఐపిపిబి మేనేజర్ రాజేష్‌రెడ్డి, హుజూర్‌నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి.సందీప్‌లు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని తపాలా కార్యాలయంలో గ్రామీణతపాలా ఉద్యోగుల ఐపిపిబి మొబైల్స్‌లో సిఐసిఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులను ఈ యాప్‌కు ఆపరేటర్లుగా నియమించడం జరిగిందని అన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ఆధార్ నమోదు చేసుకోవచ్చుని, ఆధార్‌లో తప్పు ఒప్పులను బయోమెట్రిక్ పునరుద్దరణ చేసుకోవచ్చుని, ఆధార్‌కు మొబైల్ నెంబర్ లింక్ చేసుకోవచ్చని అన్నారు. ఈ సేవలకు నామమాత్రంగా రూ.50లు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని, పిల్లలకు ఆధార్ నమోదు చేసుకునే వారికి ఫ్రీగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి తపాలా కార్యాలయంలో ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆపరేటర్లు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందించి పోస్టల్ సేవలను విస్తృతంగా అందించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు పిఎల్ఐ, ఆర్‌పిఎల్ఐ, పివోఎస్‌బి మేళాను నిర్వహించి గ్రామీణ తపాలా ఉద్యోగులు తగు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్య క్రమంలో కోటయ్య, మతీన్, గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యారంగానికి ఆరు శాతం కేంద్ర నిధులు కేటాయించాలి

### – టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్



**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** ప్రభుత్వ విద్యారంగానికి కనీసం ఆరు శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త ఒకరోజు సమ్మెకు సంఘీభావంగా మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలోని జడ్‌పిహెచ్‌ఎస్, ఎంపిఎస్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని, గత పది సంవత్సరాల నుండి సవరించకుండా ఉన్న ఇన్‌కం ట్యాక్స్ స్లాబ్‌లను సవరించాలని, విద్యలో ప్రైవేటీకరణను పెంచే నూతన జాతీయ విద్యావిధానం ఎన్ఇపి -2020 రద్దు చేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, డిటిఎఫ్ నాయకులు గోపయ్య, ఉపాధ్యాయులు యాదయ్య, వీర్య, నవీన్‌కుమార్, బాబా, కోటమ్మ, నాగమణి, యాస్మిన్ తదితరులు ఉన్నారు.



## సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల రాస్తారోకో

**మఠంపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మఠంపల్లి మండలకేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మండలవ్యాప్తంగా ఉన్న కార్మికులు ప్రధాన రహదారిపై తమ హక్కుల సాధన కోసం రాస్తారోకో, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండలంలోని వివిధ గ్రామపంచాయితీలలో పని చేస్తున్న జిపి కార్మికులు పెద్ద సంఖ్యలో మండలకేంద్రానికి తరలివచ్చి రాస్తారోకో అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఓ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు పాండునాయక్, బాలునాయక్, అమరారపు పున్నయ్య, సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు సయ్యద్ రన్‌మియా, మంజుల, రాజ్యలక్ష్మి, సంతోష్, నీలాబాయి, ఇంటి రవి, మైసయ్య, శాంతకుమారి, గోవిందమ్మ, భవాని, నాగుల్‌మీరా, బాల్‌రెడ్డి, సుజాత, దేవదానం, దాసు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి యువత రావాలి: నాయిని భరత్

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):*

రాజకీయాల్లోకి యువత రావాలని చట్టసభలలో బిసిల రాజ్యాధికార దిశగా యువత ఉద్యమించవలసిన అవసరం ఉందని తెలంగాణ బిసి ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని హైదరాబాద్‌రోడ్డులో బిసి ప్రజా సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని, అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం శుక్రవారం కులగణన చేపడతామని చెప్పడం సంతోషించదగిన విషయమని అది త్వరగా జరిపించాలని కోరారు. బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర బడ్జెట్‌లో బిసి అభివృద్ధికి రూ. 2లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బిసి ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు సుంకరి మల్లేష్‌వర్మ మాట్లాడుతూ జాతీయస్థాయి తెలుగు రాష్ట్రాలలో ఉన్న మాదిరిగా పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్ ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్ షిప్ పథకం పెట్టాలని, నాణ్యమైన విద్య కోసం ఎస్సీ, ఎస్టీ, బిసి, రెసిడెన్షియల్ పాఠశాల స్కీం, హాస్టళ్ళు మంజూరు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాలు, ఫీజు రియింబర్స్‌మెంట్‌లను



వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ బిసి ప్రజా సంఘం హైద్రాబాద్ అధ్యక్షులు కొల్లు సతీష్, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సంపత్ యాదవ్, నాయకులు పి. నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అఫ్జల్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ బిసి ప్రజా సంఘం జిల్లా అధ్యక్షునిగా సుంకరి మల్లేష్ వర్మ, రామన్నపేట మండల అధ్యక్షునిగా నరసింహాచారికి రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ నియామక పత్రాలను అందజేశారు.

# దేవాలయ అభివృద్ధికి బాధ్యతతో కృషి చేయండి

**..ఎంపిపి భవాని పవన్‌కుమార్**

*చింతపల్లి,16ఫిబ్రవరి,(ప్రభాతవార్త):*



దేవాలయ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన చైర్మన్‌లు,ధర్మకర్తలు బాధ్యతతో కృషి చేయాలని చింతపల్లి మండల ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. చింతపల్లి మండలం గోడకొండ్ల శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాలకు సంబంధించిన నూతన పాలక మండలి చైర్మన్‌లను దేవాలయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయ నూతనకమిటిని ఎన్నుకున్నారు.కార్యక్రమానికి ఎంపిపి ముఖ్య అతిథిగా హాజరై కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా ఊరె లక్ష్మణ్,అంగిరేకుల గోపాల్, ధర్మకర్తలుగా మద్దెల కృష్ణ, కొడిదూటి లక్ష్మమ్మ, చేపూరి నారా యణ చారి, గడ్డం ఆంజ నేయులు, దేరం భాస్కర్ శర్మ, వైద్యుల ప్రవీణ్‌కుమార్ శర్మ, ఇడుకుల్ల రామ్మోహన్, సురిగి వెంకటయ్య, కదారి జంగయ్య, యాదయ్యలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ నేతృత్వంలో నిర్వహించి పాలక వర్గాన్ని ఏర్పాటు చేశామని వారు తెలిపారు. గ్రామస్తులు చైర్మన్‌లను, ధర్మకర్తలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## మహిళా కోలాట బృందాలకు చీరల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

*గుర్రంపోడ్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):*

గుర్రంపోడ్ మండల కొప్పోలు గ్రామంలోని కోలాట బృందం మహిళలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరవోని నగేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామంలోని కోలాట మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం నగేష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా సాధికారకతకు తమ పార్టీ ఎప్పుడు ప్రోత్సహిస్తుందని అందుకు ఉదాహరణ మహాలక్ష్మి పథకం మన రాష్ట్రంలో పక్కాగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బొమ్ము శ్రీను, అయితగోని




వెంకటేశం, పోలే వెంకన్న, కొత్త నాగరాజు, కొత్త రాంబాబు, కొట్ర నరేందర్, మామిడి లింగయ్య, మహ్మద్ ఇర్ఫాన్, అబ్బాస్, పోలెపల్లి నగేష్, మారపాక శంకర్, ప్రభాకర్, చింతకాయ శంకర్, ఎడ్ల నరేష్, అంజయ్య, మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## దైవ చింతనలో మానసిక ప్రశాంతత

**...కంకణాల వెంకటరెడ్డి**

*చింతపల్లి,16ఫిబ్రవరి,(ప్రభాతవార్త):*



దైవ చింతనలో మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి అన్నారు. చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామం సమైక్యనగర్ శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని,ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు.అనంతరం ఆలయకమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నక్కమోని ప్రేమలత పరమేష్,వార్డు మెంబర్స్ నక్కమోని శీను, అనంతుల చిన్న మల్లేష్,మాజీ సర్పంచ్ ఆలంపల్లి వెంకటయ్య,రాములు, కూన మహేందర్, జంగయ్య, భిక్షమయ్య, జంతి వెంకటరెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నల్లగొండ మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సయ్యద్ ముసాబ్ అహ్మద్

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):*




నల్లగొండ మున్సిపల్ కమీషనర్‌గా సయ్యద్ ముసాబ్ అహ్మద్ శుక్రవారం మున్సిపల్ కార్యా లయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో నల్లగొండ ఏఎంసి ఉన్న సయ్యద్ ముసబ్ అహ్మద్ కమిషనర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పని చేస్తానని తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, పట్టణ కౌన్సిలర్ల సహకారంతో పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు అనునిత్యం కృషి చేస్తానని పేర్కొన్నారు. కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సయ్యద్ ముసాబ్ అహ్మద్‌కు అధికారులు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## కార్యదర్శులకు జర్సీల పంపిణి

*చింతపల్లి,16ఫిబ్రవరి,(ప్రభాతవార్త):*



దేవరకొండ డివిజన్ స్థాయి క్రికెట్‌టోర్నమెంట్‌లో పాల్గొనే పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో క్రికెట్ క్రీడా జర్సీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జెర్సీలను పంపిణి చేసి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడ తాయన్నారు. క్రీడలలో విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్, మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సాయి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నాం : జాల మల్లికార్జున్ యాదవ్

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):*



నిరుద్యోగ యువతకు స్పెక్ట్రమ్ ఆధ్వర్యంలో ఉపాధి కల్పిస్తున్నామని స్పెక్ట్రమ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జాల మల్లికార్జున్ యాదవ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎల్‌పిటి మార్కెట్‌లో షాప్ సెంటర్ 105లో స్పెక్ట్రమ్ జిల్లా కార్యాలయాన్ని ఆరెంజ్ ప్రాజెక్టు డైరక్టర్ జి అరుణ్‌కుమార్ ప్రారంభించారు. ఓపెన్ ప్లాట్ మార్కెటింగ్‌లో రియల్ ఎస్టేట్‌లో తమ సంస్థ నిరుద్యోగ యువకులకు ఉపాధి మార్గాలను చూపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.వెంకటేశ్వర్లు, జై విజయ్ కుమార్‌రెడ్డి, వీనారెడ్డి, భాస్కరాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ విశారదన్ పాదయాత్ర నేటితో 7823 కిలోమీటర్లు పూర్తి

*గుర్రంపోడ్, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త):*



గుర్రంపోడ్ మండలంలోని మండల కన్వీనర్ మహేష్ మహారాజ్ ఆధ్వర్యంలో మాట్లాడుతూ డాక్టర్ మహారాజు చేపట్టినటువంటి 10000 కిలోమీటర్ల స్వరాజ పాదయాత్ర నేటితో 7823 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గుర్రంపోడ్ మండల కేంద్రానికి చేరుకొని సరిగ్గా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ధర్మసమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలో ఏర్పాటు చేసినటువంటి శిలాఫలకం దగ్గర వేడుకలు చేసుకొని కేక్‌కట్‌చేసి మిఠాయిలు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు యాదగిరి మహారాజ్, మరియు నరేష్ మహారాజ్, వెంకట్ మహారాజ్, సర్వయ్య మహారాజ్, మరియు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా కార్మిక విధానాలు తిప్పికొట్టాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

బిజెపి అనుసరిస్తున్న ప్రజాకార్మిక వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా దేశవ్యాప్త గ్రామీణబంద్ పిలుపు మేరకు శుక్రవారం మిర్యాలగూడలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ పదేళ్ల మోడి పాలనలో దేశసంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడంతో పాటు ప్రభుత్వరంగ సంస్థలలో ప్రైవేట్ అప్పగించినట్లు పేర్కొన్నారు. అదానీ, అంబానీలకు సంపదను అప్పజెప్పి దేశాన్ని అప్పులపాలు చేశారన్నారు. వ్యవసాయ రంగాన్ని కూడా ప్రైవేట్ శక్తులకు అప్ప చెప్పాలని కుట్రలో భాగంగా కొత్త వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా రైతుల అందోళన నేపథ్యంలో రైతు వ్యతిరేక కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేసి కనీస మద్దతు ధర చట్టం తీసుకరావాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బీకార్



మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, బంటు వెంకటేశ్వర్లు, రాంమూర్మి, పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, రవినాయక్, వేణుగోపాల్‌రెడ్డి, ఎండి చాంద్‌పాషా, ఎండి సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు..ఇద్దరు దుర్మరణం

## నందిపాడ్ చౌరస్తాలో ఘనట

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

రోడ్డు క్రాస్ చేస్తున్న ద్విచక్రవాహనాన్ని ..అతివేగంగా వచ్చిన కారు(వాక్సో వ్యాగన్) ఢీకొట్టగా ద్విచక్రవాహనంపై ఉన్న ఇద్దరు దుర్మరణం చెందిన ఘటన గురువారం రాత్రి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడ్ చౌరస్తా వద్ద అద్దంకి-నార్కట్‌పల్లి హైవేపై చోటు చేసుకుంది. స్థానికులు, టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామానికి చెందిన రుద్రాక్షి రాంబాబు(38) స్థానిక శాంతినగర్‌లో నివాసం ఉంటున్నాడు. అదే విధంగా టౌన్‌లోని బంగారుగడ్డలో ఉంటున్న పులివెందుల వాసి మద్దెల శ్రీనివాస్(26) నందిపాడ్‌చౌరస్తా బైపాస్ రోడ్డులోని నవనీత వైన్స్‌లో సప్లయర్లుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి సుమారు 10:30గంటలకు తమ ఇంటికి ద్విచక్రవాహనంపై బయలు దేరారు. నందిపాడ్ చేరస్తా నుండి శాంతి నగర్‌రోడ్డుకు బైక్‌పై క్రాస్ చేస్తుండగా..హైద్రాబాద్ నుండి గుంటూరు వైపు వెళుతున్న కారు ..స్పీడ్ బ్రేకర్లను వేగంగా దాట ుకొని బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రుద్రాక్షి రాంబాబు అక్కడికక్కడే మృతి చెందాగా..శ్రీనివాస్‌ను ప్రభుత్వ ఏరియా అసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ప్రభుత్వ ఏరియా అసుపత్రికి పంపించారు. మృతుడు రాంబాబు భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సిఐ పిన్నేని నాగార్జున తెలిపారు.



# వివాహా రిసెప్షన్ వేడుకలకు హాజరైన శాసనమండలి చైర్మన్ గుత్తా

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్‌లో గల కెఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి కుమారుడు కేసాని సుధీర్‌రెడ్డి జ్ఞానేశ్వరీల వివాహ రిసెప్షన్‌కి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. అనంతరం వధువరూలను ఆశీర్వదించారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో మారం రవీందర్‌రెడ్డి, టీవీఎన్‌రెడ్డి, పసునూరి యుగేందర్‌రెడ్డి, ముత్యాల సర్వయ్య, కాసర్ల వెంకటేశ్వర్లు, వస్కుల కాశయ్య, అబ్బనబోయిన శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, జనార్ధన్‌రావు, పానుగంటి మల్లయ్య, చేదేళ్ల వెంకటేశ్వర్లు, సీనియర్ అడ్వకేట్ రామారావు, ఉట్కూరి వేమన్‌రెడ్డి, మాడ్గుల యాదగిరి, సైదిరెడ్డి, కొడిదల వెంకటయ్య, పెద్దిశెట్టి సత్యనారాయణ, రమావత్ తులసీరాం, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ ఎంపిడివోగా సత్యప్రభ

త్రిపురారం,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:



త్రిపురారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు వాసంశెట్టి సత్యప్రభ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎంపిడివోగా పని చేస్తున్న ఆర్.అలివేలు మంగమ్మ బదిలీపై సంగారెడ్డి జిల్లా మనూరు మండలానికి వెళ్లడంతో ,ఆమె స్థానంలో సత్యప్రభ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపివో ధూపాటి భిక్షం రాజు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఆమెను అభినందించి సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ నాయిని మాధవిలత, టైపిస్టు ఆరిఫా బేగం,సిబ్బంది మహమూద్,రంగా,కంప్యూటర్ ఆపరేటర్లు మంజుల,శివ, మణికంఠ,తదితరులు ఉన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో :

ఇన్చార్జ్ ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టిన సత్యప్రభను మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కంచి రమేష్, గౌరవ సలహాదారు కోడి రెక్క రాజేంద్రకుమార్, మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ జాఫర్, జల్లా ఉపేందర్, కార్యదర్శులు శ్యాంసుందర్‌రెడ్డి, ఆదాస్ శ్రీనివాస్, వాణి,తదితరులు ఉన్నారు.

# గురుకులంలో ఉద్యోగం సాధించిన పేద విద్యార్థి

పెన్‌పహాడ్,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:

కృషి సంకల్పం, పట్టుదల ఉంటే సాధించలేనిది ఉండదని నిరూపించుకున్నాడు పేద విద్యార్థి... వివరాల్లోకి వెళితే పెన్‌పహాడ్ మండలం పొట్ల పహాడ్‌కు చెందిన మద్యతరగతి కుటుంబం చిట్యాయల వెంకటయ్య కుమారుడు చిట్యాల సైదులు బిటెక్ పూర్తి చేసి లైబ్రరీ సైన్స్ విభాగంలో యూనివర్సిటీ గ్రాంట్ కమీషన్ నిర్వహించిన నీట్, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఎస్ఎల్ఈటిలలో ఉత్తీర్ణత సాధించాడు. ఇటీవల విడుదలైన గురుకుల ఫలితాలలో బిసి గురుకుల కళాశాలలో పిజిటి లైబ్రేరియన్‌గా ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా పొట్ల పహాడ్ ఉద్యోగ సమాఖ్య తరుపున యగ్గడి శ్రీనివాస్ , జిల్లేపల్లి జానయ్య, యడవెల్లి ప్రభాకర్‌రెడ్డి,తదితరులు సైదులుకు అభినందనలు తెలిపారు.

# నూతన ఎంపిడిఓను సన్మానించిన ప్రజా ప్రతినిధులు,అధికారులు

నూతనకల్,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండల నూతన ఎంపిడివోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పి.సునీతను మండల కేంద్రానికి చెందిన ఎంపిటిసి 2 పన్నాల రమా మల్లారెడ్డి ,సోమ్లా తండ ఎంపిటిసి సజ్జన్ నాయక్, పిఆర్‌ఏఈ లావణ్యలు శుక్రవారం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు.



# రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కాశయ్య

మిర్యాలగూడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



ఎమార్పిఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన నూకపంగు కాశయ్యమాదిగ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్నమాదిగ చేతులమీదుగా నియామకపత్రాన్ని అందుకొని మాట్లాడారు. మాదిగల సంక్షేమం అభివృద్ధితో పాటు ప్రైవేట్ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల సాధనకు తనవంతు కృషి చేస్తానన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

పెన్‌పహాడ్,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామంలో శుక్ర వారం చోటు చేసు కుంది .స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బొలిశెట్టి లింగయ్య (59) తన సొంత పొలానికి నీరు పెట్టడానికి వెళ్లి మోటార్ ఆన్ చేసి పైన ఉన్న ఇనుప వైపు తిప్పుతుండగా, మోటార్‌కు విద్యుత్ సరఫరా వైర్ తెగి తేలి ఉండి ప్రమదావశాత్తు చెతికి తగిలి షార్ట్ సర్క్యూట్ జరగటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ,ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. లింగయ్య, మృతిపట్ల కుంటుంబ సభ్యుల రోదనతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.పోలీసులను వివరాలు అడగగా, తమకు ఫిర్యాదు అందలేదని తెలిపారు.




# మేడిగడ్డ పాపం, నిరుద్యోగుల పాపం బిఆరెస్ పార్టీదే

## పూస బాలకిషన్



రామన్నపేట, ఫిబ్రవరి16 ప్రభాతవార్త

మేడిగడ్డ ప్రాజెక్ట్ కుంగిపోవడానికి ప్రధాన కారణం బీఆరెస్ పార్టీ చేసిన అవినీతి వల్లే జరిగిందని, లక్షలాదిమంది నిరుద్యోగ యువత కష్టపడి అప్పులు చేసి లక్షల రూపాయలు వెచ్చించి పరీక్షలు రాస్తే చివరకు లీకజీల పర్వంతో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఈ రెండు పాపాలకు కారణం బిఆరెస్ పార్టేనని జిల్లా కాంగ్రేస్ నాయకులు పూస బాలకిషన్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ.ఆర్.ఎం.బికి ప్రాజెక్టలను అప్ప గించింది గత బిఆరెస్ ప్రభుత్వమేనని, అప్ప గింతకు ఒప్పుకుంటూ బిఆరెస్ ప్రభుత్వం సంతకం చేసి నేడు ప్రజలను తప్పుతోవ పట్టించేలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మాజీ సి.యం కే.సీ.ఆర్ నల్లగొండ సభలో మాట్టాడిన తీరు దయ్యాలు వేదాలు వల్లించే విదంగా ఉన్నాయని విమరించారు. గత తొమ్మిది సంవత్సరాల బిఆరెస్ పరిపాలనా కాలంలో అనేక ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని, నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఆశతో ఎదురుచూశారని తెలిపారు. పేరుకే గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినా వాటిల్లో బోదించడానికి ఉపాద్యాయులు లేక ఆ పాఠశాలలో సరైన గదులు సదుపాయాలు లేక విద్యార్దులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వివరించారు. ప్రాజెక్టల పేరుతో బిఆరెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని అడ్డంగా దోచుకుని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ందన్నారు. తొమ్మిదేళ్ళ పాలనలో నిరుపేద కుటుంబాలకు ఒక్కటంటే ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని, బిఆరెస్ పార్టీ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి గొప్పలు చెప్పుకునే ప్రయత్నం చేస్తుందని, తెలంగాణ ప్రజలు బిఆరెస్ నాయకులను ఎట్టి పరిస్దితిలోనూ నమ్మబోరని, వారి పాలనలో లనేక తప్పిదాలు చేసి తెలంగాణ ప్రజల సొమ్మును లూటీ చేశారని పేర్కొన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై, ప్రభుత్వంపై నిందలు వేయడం సిగ్గుచేటని, కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందన్నారు. రాబోయే పార్మఎంటు ఎన్నికల్లో బిఆరెస్ నాయకులు తీరుతో వారిని అన్ని స్దానాల్లో ప్రజలు ఓడించడం ఖాయమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనను చూసి ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీకి ఓటేసి గెలిపించడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమాభివృద్ధి

మోతె,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:




అన్ని వర్గాల అభివృద్ధి,సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి,జెడ్పీటిసి పి.పుల్లారావులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నామవరం,రాయి పహాడ్ ,కూడలి, సర్వారం గ్రామాలలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి నిధులనుండి మంజూరు చేసిన సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధ్వాన్న దారులు, రాకపోకలకు అవస్థలు

మోతె,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:

మండలంలోని రహదారులు అధ్వాన్నంగా తయారయా ్యయి.ప్రయ ాణం ప్రాణసంకటంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. మండల పరిధిలోని అంతర్గత రోడ్లు నిర్వహణ లేక ఫార్మేషన్‌కు నోచుకోక మట్టిరోడ్లకన్నా ఆధ్వాన్నంగా ఉన్నాయి. పక్కా ప్రణాళికలు లేకుండా అవసరమైన చోట వరదనీరు వెళ్లేందుకు కల్వర్టులు నిర్మించకపోవడంతో తారు రోడ్లు ధ్వంసం అవుతున్నాయి.మండల పరిధిలోని మామిళ్లగూడెం వద్ద జాతీయ రహదారినుండి వయా విభలపురం, ఉరుగ ొండ,నరసింహాపురం గ్రామాలమీదుగా పాలేరువాగుపైనుంచి ఖమ్మం జిల్లాను కలుపుతూ నిర్మించిన ప్రధాన రహదారి నిర్వహణ లేక అస్తవ్యస్థంగా మారింది. ముఖ్యంగా కరక్కాయ ాలగూడెం-ఉ ర్లుగొండ,ఉర్లుగొండ-నరసింహాపురం గ్రామాల మధ్య పొలాలనుంచి నీటి సరఫరా విభాగం పైపులైన్లో నుండి వరద నీటితో తారురోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.ఎంతలా అంటే మోకాలిలోతు గుంతలు నీటితో నిండి కాలినడకకు సైతం పనికిరాని దుస్థితికి చేరాయి.రెండు జిల్లాలను కలిపే ఈ రహదారి నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది.ఉర్లుగొండ



సమీపంలోని మల్లేన్ చెరువుకట్టపై పైపులైన్‌లు లీకై వాహనాలు వెళ్లడానికి వీలు లేకుండా లోతైన గుంతలు ఏర్పడి నిత్యం ఇక్కడ వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మోతె,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:



పాఠశాలలో ప్రతిరోజు ఉపాద్యాయులు చెప్పే పాఠాలను వినే విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాదా ్యయులుగ ా,అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించారు.శుక్రవారం మండల పరిధిలోని సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎస్‌కె.జబ్బార్ విద్యాశాఖ మంత్రిగా, ఎంపిగా సమీన్, ఎమ్మెల్యేగా ఉష,కలెక్టర్‌గా భరత్, డిఈవోగా ఉమేష్‌లు వ్యవహరించారు. మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లలకు నిర్ణీత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడానికి స్వపరిపాలన దినోత్సవం అనుభూతిలా మిగులుతుందని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచినవారికి బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు ఎం.శ్రీను,బి.శ్రీనివాస చారి, డి.కోటేశ్వర్‌రావు, ఉషా రాణి,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చర్యలు ఎండగట్టాలి

## ..సిఐటియు

త్రిపురారం,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:




కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక చర్యలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టాలని సిఐటియు మండల కన్వీనర్ నల్లగొండ నర్సిరెడ్డి అన్నారు.గ్రామీణ భారత్‌బంద్‌లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం మాచారపు రామకృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గత 10ఏళ్ల బిజెపి పాలనలో ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేయడంతో రైతు, కార్మికులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. పలు ప్రజా కార్మిక వర్గాల నాయకులు, ప్రజలు సమ్మెకు మద్దతు తెలియజేయడంతో విజయవంతం అయ్యిందని తెలిపారు. సమ్మెకు సిపిఎం కార్యదర్శి దళిత శ్రీను సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం ప్రతినిధులు నారాయణ, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సురేష్, శ్రీను,వెంకన్న, బ్రహ్మాచారి,సైదులు, తదితరులు ఉన్నారు.

# రెడ్డీస్ ల్యాబ్‌లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

త్రిపురారం,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:

ప్రజలకు ఆరోగ్యాలను, ఆస్తులను ఫణంగా పెట్టి కంపెనీ ఏర్పాటులో సహకరించిన పెద్ద దేవులపల్లి నిరుద్యోగ యువతకు రెడ్డీస్ ల్యాబ్‌లో ఉద్యోగ అవకా శాలు కల్పించాలని గ్రావ ంస్తులు ఎదిగి క్రాంతికుమార్, కోటేష్ ,రమేష్ సింగ్‌లు శుక్రవారం జిల్లా కలెక్టర్ హరిచందనకు వినతి పత్రం అందజేశారు. కంపెనీ ఏరా ్పటు సమయంలో 75శాతం స్థానిక ంలకు ఉద్యోగాలు కల్పి స్తామ ని,ఇందుకు విరుద్దంగా గత మేలో కంపెనీ నిర్వహించిన పరీక్షల్లో ఎంపికైన ఆరుగురికి ఇప ్పటివరకు ఉద్యోగం ఇవ్వ లేదన్నారు. చుట్టు పక్క గ్రామాల్లోని యువకు లకు,ఉదో ్యగాన్ని మాకు ఇవ్వడం లేదనా ్నరు. అదేవిదంగా గ్రామలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని , నేటివరకు సరఫరాకు కమీషన్ భగీరథ ద్వారా ఏర్పాటు చేసిన ట్యాంకులు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.



# గురుకుల ఫలితాలలో సత్తాచాటిన రాజు

త్రిపురారం,16ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండలంలోని నీలాయిగూడెం గ్రామానికి చెందిన చాగంటి రాజు ఇటీవల ప్రకటించిన గురుకుల ఫలితాలలో సత్తా చాటా రు.వ ంద్యతరగతి రైతు కూలీ కుం టుంబానికి చెందిన చాగంటి వెంకటేశ్వర్లు,ముత్యాలమ్మల కుమారుడు రాజు తన ప్రతిభకు పేదరికం అడ్డుకాదని పట్టుదలతో ప్రణాళికాబద్దంగా గ్రంధాలయంలో చదువుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధం అయి పలువురికి ఆద ర్శంగా నిలిచాడని అభిన ందిం చారు. ఈ సందర్భంగా విజేత రాజు మాట్లాడుతూ తనను వెన్నంటి ప్రోత ్సహించి అన్నివిధాల సహకరించిన తన తల్లిదండ్రులు,భార్య ,గ్రంధాలయ నిర్వాహకులు,తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మోడీని గద్దె దించితేనే దేశానికి రక్ష

### -హక్కుల రక్షణకై ఐక్యంగా పోరాడుదాం
### -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం




భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

మోడీని బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రం నుండి గద్దె దింపితేనే దేశానికి రక్షణ అని, మన సమస్యల పరిష్కారం కొసం, మన హక్కుల పరిరక్షణ కోసం కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడుదామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగిన గ్రామీణ భారత్ బంద్, సమ్మెలో భాగంగా భూదన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఏఐటియుసి, ఐఎన్ టియుసి ఆధ్వర్యరంలో రాస్తారోక నిర్వహించి అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, ఐఎన్‌టియుసి బ్లాక్ అధ్యక్షులు కుక్క దానయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డేపల్లి యాదగిరి, ప్రజా సంఘాల నాయకులు చీరాల పెద్ద నరసింహ, జంగమ్మ, వసంత, పారిజాత, కవిత, బాలయ్య, వెంకటేష్, సత్తయ్య, గట్టు వెంకటేష్, నరసింహ, బాలరాజు, చాంద్, పాషా, బాబు, కుక్క నరేష్, కొండమడుగు సత్తయ్య, నరసింహ, బసవయ్య జంగయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు మానుకొని, డిమాండ్లను పరిష్కారం చేయాలి



వలిగొండ ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే మానుకోని వారి డిమాండ్ల సాధన కోసం దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న పోరాటాన్ని అనుచాలని చూసే ప్రభుత్వ విధానం మానుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన దేశవ్యాప్త గ్రామీణ బంధు సమ్మెకు సిపిఎం, సిపిఐ పార్టీలు సంపూర్ణమైన మద్దతు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు పైళ్ల గణపతి రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సుక్క రామచంద్రం, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బొడిగే సుదర్శన్, సిపిఎం, సిపిఐ జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, ఎల్లంకి మహేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కూర శ్రీనివాస్, చీర్క శ్రీశైలం రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి సింగారపు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బంద్, సమ్మె విజయవంతం




రాజాపేట ప్రభాతవార్త:

బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా శుక్రవారం జరిగిన గ్రామీణ భారత్ బంద్, సమ్మె రాజాపేట మండలంలో ప్రజలందరూ పాల్గొని సంపూర్ణంగా విజయవంతం చేశారు. రాజాపేట వివేకానంద విగ్రహం నుండి బైక్ ర్యాలీ నిర్వహించి పట్టణ పురవీధుల గుండా ప్రదర్శన నిర్వహించి గాంధీ విగ్రహం వద్ద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు, సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు శ్రీశైలం, ఏఐటీసీ మండల కార్యదర్శి మూలపోషయ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నష్టం చేసే విధానాలు తీసుకొస్తుందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని విస్తరింపచేసి 200 రోజులకు పెంచాలని రోజుకు రూ.800 కనీస వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు దయ్యాల సిద్ధులు, ఐఎఫ్‌టియు నాయకులు బుగ్గ నరసింహులు, నాయకులు ఎమ్మె బాలరాజ్, కోయ బాబు, సిఐటియు నాయకులు మహేష్, రాజ్యం, సిద్ధి లింగం, బాల్ది శ్రీశైలం, జూకంటి చంద్రయ్య, కాకర్ల మల్లేష్, పుప్పాల మల్లేష్, దోమల పాండు, బచ్చలి నర్సింహులు, ఎర్రగోకుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# చిన్న మేడారంలో ఒక గద్దెపై ఆకులు ఎండిన చెట్టు

### -మరో గద్దెపై పచ్చగా ఆకులతో చెట్టు
### -మిగతా వేప చెట్ల మాదిరిగానే ఆకులు ఎండిపోయాయన్న భక్తులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం చిన్న మేడారం రెండు గద్దలపైన ఉన్న చెట్లలో ఒక చెట్టు ఆకులు ఎండిపోవడం మరో చెట్టు ఆకులు పచ్చగా ఉండడం పట్ల చర్చ మొదలైంది. ఈ విషయంపై పలువురు భక్తుల మాట్లాడుతూ.. అన్ని వేప చెట్ల మాదిరిగానే గద్దలపైనే ఉన్న చెట్టు ఆకులు కూడా ఎండిపోయాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక మాట్లాడుతూ.. శాంతి భద్రతల దృష్ట్యా నిబంధనలకు విరుద్ధంగా జాతరలో ఎలాంటి మద్యం విక్రయించకూడదని అనుమతి లేదని, మద్యం విక్రయించిన వారిపై కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. మద్యం విక్రయించే వివరాలను ఆధారాలతో తమకు తెలియజేసి సహకరించాలని కోరారు. జారత నిర్వాహకులలో ఒకరైన సంపత్ మాట్లాడుతూ.. దేవాదాయ శాఖ పరిధిలోకి ఈ చిన్న మేడారం జాతరను కలుపుకోవాలని సంబంధిత అధికారులను కోరుతూ, ఈసారి జాతర ముగిసిన వెంటనే అందుకు సంబంధించిన విజ్ఞాపన పత్రాన్ని దేవాదాయ శాఖ అధికారులకు అందజేయనున్నట్లు చెప్పారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త



## భిక్షమయ్యగౌడ్ పరామర్శ

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండలంలోని పారుపల్లిలో గ్రామ రేషన్‌డీలర్ తవిటి మల్లారెడ్డి ఇటీవల అస్వస్థతకు గురై మృతిచెందాడు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ నాయకుడు బూడిద భిక్షమయ్యగౌడ్ పరామర్శించి కుటుంబసభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. ఆయన వెంట స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పోలీసు ఉద్యోగాలు సాధించిన యువతకు సన్మానం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఇటీవల విడుదలైన పోలీసు నియామక ఫలితాలలో ఉద్యోగాలు సాధించిన ఆత్మకూరు యువతీ యువకులు బత్తిని సునీత, బాసవాడ సంధ్య, లోడి అఖిల, వనం మహేష్, మల్లం సూర్యప్రకాష్, ఎలిమినేటి రమేష్, పైళ్ళ రమేష్‌లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు ప్రతికంఠం శంతన్‌రాజు, ఎలిమినేటి మురళీకృష్ణ, మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, పోతగాని మల్లేశం, సభ్యులు బూడిద శేఖర్, గుండెగాని కిరణ్, జన్నాయికోడె మురళి, గడ్డం హరీష్, కోల అఖిల్, గుండేగాని వినయ్, ఎలిమినేటి అభినయ్, ఎలిమినేటి సాయి, కందాడి మధు, సూర్య, మహేష్, రాజు, దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నూతన కమీషనర్‌గా లక్ష్మి

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా లక్ష్మి శుక్రవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పాత కమిషనర్ బదిలీపై వెళ్ళిపోవడంతో ఆలేరు చైర్మన్ వస్పరి శంకరయ్య, కౌన్సిలర్‌లు ఘనంగా వీడ్కోలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు బేతి రాములు, మోర్చాల సునీత రమణ రెడ్డి, సంగు భూపతి, కోఆప్షన్ మెంబర్ ఎండి. రియాజ్, బిఆర్ఎస్ నాయకులు మొరిగాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని పలువురు కార్మిక సంఘాల నాయకులు అన్నారు. రైతు, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా హుజూర్‌నగర్ పట్టణంలో ఎస్‌కెఎం, కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి, టిఎన్‌టియుసి, బిల్డింగ్‌వర్కర్స్ యూనియన్, ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొప్పోజు సూర్యనారాయణ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు పల్లె వెంకటరెడ్డి, ఐఎన్‌టియుసి హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు పోటు లక్ష్మయ్యలు మాట్లాడుతూ చారిత్రాత్మకమైన రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన 3 వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తానని చెప్పి నేటికి అమలు చేయకపోగా వ్యవసాయరంగాన్ని కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. రైతులపై పెట్టిన కేసులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగ పోరాటంలో చనిపోయిన 750 మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం, ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ప్రధాని మోడీ గత రెండు పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న స్వామి నాథన్ కమీషన్ సిఫార్సులు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, అదేవిధంగా హరిత విప్లవపితామహుడు స్వామినాథన్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి వ్యతిరేక లౌకిక శక్తులకు ఓటు వేయాలని ఈ సందర్భంగా ప్రజలకు, కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, కాంగ్రెస్ కిసాన్‌సెల్ నాయకులు మేకల నాగేశ్వరరావు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, సిఐటియు జిల్లా నాయకులు శీలం శ్రీనివాస్,





సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, బిఆర్‌ఎస్‌కెవి నాయకులు పచ్చిపాల ఉపేందర్, కాకి అజయ్, దుగ్గి బ్రహ్మం, ఎలక సోమయ్య, ఎల్లావుల రమేష్, ఎస్‌కె.సైదా, పోసనబోయిన హుస్సేన్, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, ముక్కంటి, చింతకాయల రాము, అంజిరెడ్డి, కనకారావు, చందర్‌రావు, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ పట్టణ ఎంఆర్‌పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కస్తాల రవి

**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ పట్టణ ఎంఆర్‌పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కస్తాల రవిని నియమిస్తూ శుక్రవారం ఎంఆర్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కస్తాల రవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంఆర్‌పిఎస్ ఉద్యమానికి నిరంతరం కష్టపడుతూ మాదిగల అభ్యున్నతి కోసం పోరాడతామన్నారు. అనంతరం నూతన పట్టణ కమిటిని ఎన్నుకున్నారు. పట్టణ ఉపాధ్యక్షులుగా బందారు శంకర్‌మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి రాము మాదిగను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ హుజూర్‌నగంపట్టణ అధ్యక్షుడు రడపంగు



రాము మాదిగ, కస్తాల సైదులు మాదిగ, కస్తాల వీరబాబు, చెరుకుపల్లి గోపి, మేళ్లచెరువు మధు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ బంద్ విజయవంతం

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం నిర్వహించిన భారత్ బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా నేరేడుచర్లలో సిపిఎం, సిపిఐ పార్టీల అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వేరు వేరుగా ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించారు. అనంతరం సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, సిపిఐ జిల్లా నాయకుడు డి.ధనుంజయనాయుడు మాట్లాడుతూ మోడీ అవలంబిస్తున్న కార్మిక, కర్షక, యువజన, విద్యార్థి, మహిళ వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలన్నారు. పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను 4 చట్టాలుగా చేసి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి 700 మంది రైతుల చావుకు కారకుడయ్యాడని, 8 గంటల పని విధానాన్ని 12 గంటల పనివిధానంగా మారుస్తూ జీవోలు తీసుకువస్తున్నాడని అన్నారు. కార్మికులకు




కనీస వేతనం రూ.25వేలు ఇవ్వాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోవ్య.కా.సంఘం రాష్ట్ర నాయకులు కొదమగుండ్ల నగేష్, నాయకులు తిరపతయ్య, రాంమూర్తి, పాతూరి శ్రీను, ఎడ్ల సైదులు, మీనయ్య, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, రావులసత్యం, వివిధ సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

# కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలి

**మేళ్లచెరువు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం సిఐటియు, రైతుసంఘం, వ్యవసాయ కార్మికసంఘం, సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో, నిరసనల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన సభలో సిఐటియు జిల్లా బాధ్యులు పట్టెపు సైదులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులకు, కార్మికులకు, వ్యవసాయ కూలీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనచట్టం అమలు చేయాలని, స్వామినాథన్ కమిటి సిఫారసులను అమలు చేయాలని, నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయ కూలీలకు సరిపడా ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో లకావత్ బాలాజీనాయక్, శ్రీనునాయక్, రాముడునాయక్, తిరపతినాయక్, నాగునాయక్, నర్సింహారావు, రామరాజు, గంగరాజు, నాగేశ్వరరావు, జబ్బార్‌తోపాటు పెద్ద సంఖ్యలో కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు పాల్గొన్నారు.







# వైభవంగా రథసప్తమి వేడుకలు

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



స్థానిక శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రాతః కాలార్చన అనంతరం 11సార్లు ఆదిత్యహృదయ పారాయణం చేశారు. గులాబిపూలతో సూర్యభగవానుడి సహస్రనామాలు పఠించారు. విష్ణు, లక్ష్మి, రామానుజ అష్టోత్తరాలతో స్వామివారికి పూజ చేసి తిరుప్పావై సేవాకాలంలో మహిళలు పాటలు పాడారు. సహజసిద్ధమైన కట్టెల పొయ్యిపై బియ్యాన్ని ఉడికించి పాయసం తయారు చేసి తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు నర్సింహాచార్యులు, స్థానాచార్యులు దామోదరాచార్యులు, సిబ్బంది శ్రీనివాస్, సీత, భక్తులు కొత్త కళావతి, భారతమ్మ, పద్మ, శివకుమారి, ఈశ్వరమ్మ, సరోజనమ్మ, అశోక్, కోట సూర్యప్రకాశ్‌రావు, గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు పేరు, ప్రతిష్ట తీసుకు రావాలి


**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయిలో కబడ్డీ క్రీడలో రాణించి సూర్యాపేట జిల్లాకు పేరు, ప్రతిష్టలు తీసుకు రావాలని కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లంకొండ రాంచందర్‌గౌడ్, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు దేవరం రవీందర్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్‌లో 33వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు హాజరవుతున్న జిల్లా బాలురు, బాలికల జట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణలో 20మంది బాలికలు, 20మంది బాలురు పాల్గొనగా వారి నుండి ప్రధాన జట్టుకు 12మందిని ఎంపిక చేసి జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీవివేకవర్ధిని గోశాల నిర్వాహకులు దేవరం రాజ్యలక్ష్మి రవీందర్‌రెడ్డి దంపతులు క్రీడాకారులకు క్రీడాదుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ కస్తాల సునీల్‌కుమార్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ బాలకృష్ణ, వల్లమూడి మస్తాన్, రాంశెట్టి మురళి, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులు 60 కుటుంబాలకు పంపిణీ

**మేళ్లచెరువు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం 60 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పోలేని జ్యోతి, ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, గార్లపాటి వాసుదేవరావు, మంత్రిప్రగడ శశిధర్, రవీందర్, ప్రమోద్‌తోపాటు ప్రజాప్రతినిధులు, లబ్దిదారుల కుటుంబాలు పాల్గొన్నారు.

# అడిషనల్ ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ



**నిడమనూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీగా నూతన బాధ్యతలు చేపట్టిన బాదవత్ రాములునాయక్‌ను తిరుమలగిరి సాగర్ ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అయనతో పాటు ఎస్టీ సెల్ అధ్యక్షులు అంగోతు బాలునాయక్, అంగోతు పాండునాయక్, శంకర్‌నాయక్, రమావత్ శ్రీనునాయక్, మాజీ సర్పంచ్ రామకృష్ణ, కోట్యానాయక్, బాబురావునాయక్, అంగోతు మంగ్తానాయక్, దరావత్ మంగ్తానాయక్ తదితరులు ఉన్నారు.

# నూతన అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ చవ్వా శంకర్‌రెడ్డికి సన్మానం

**నిడమనూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

తిరుమలగగిరి మండల కేంద్రానికి చెందిన హైదరాబాద్ మేడ్చల్ నూతన అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ ఏసీపీగా నియామకం అయిన చవ్వా శంకర్‌రెడ్డిని శుక్రవారం తిరుమలగిరి వాసులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. వారి బాల్య మిత్రులు సీతారామచంద్రస్వామి, అలయ చైర్మన్ నాగెండ్ల వెంకట్‌రెడ్డి, తిరుమల నాధస్వామి అలయ ధర్మకర్త బుర్రి రాంరెడ్డి, ఏఈ దేపావత్ పాండునాయక్, శ్రీనునాయక్, జక్కిరెడ్డి, వాసుదేవరెడ్డిలు సన్మానించారు.



# సమ్మె విజయవంతం

## -సీపీఐఎంఎల్, న్యూడెమోక్రసీ, సీఐటీయు కార్మిక, కర్షక విభాగం




**తుంగతుర్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార:**

మండలంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మెయిన్ సెంటర్‌లో దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్మిక విభాగం సభ్యులకు ఆశావర్కర్లకు, మిత్రపక్షాల నాయకులకు కృతజ్ఞతలు జిల్లా సీపీఐ, సీపీఎం, సీఐటీయు పలు సంఘాల నాయకులు బుర్ర శ్రీను, రాజారాం, శ్యాంసుందర్ పలువురు కార్మిక సంఘ నాయకులు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్మిక సంఘాల సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, మిత్ర పక్షాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 10 సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవన విధానం ఫలితంగా పేదల సంఖ్య పెరిగిపోయిందన్నారు. తక్షణమే సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి కార్మికునికి జీవిత బీమా కల్పించే విధంగా భరోసా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ న్యూ డెమోక్రసీ అసంఘటిత కార్మిక విభాగం హామాలీ తాపీ మేస్త్రీ ఆశావర్కర్లు, పలు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి దారుణం

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**

ప్రభుత్వ మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణాన్ని వెంటనే ఉపసంహరించుకుని ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆటో యజమానులు డ్రైవర్లు, ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మిక సంఘం మండల అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ అప్పులు చేసి ఆటోలు కొనుక్కుని పొట్ట తిప్పల కోసం నడుపుతుంటే ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో తమ కుటుంబాలు రోడ్డుపాలు అయ్యాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్ కుటుంబాలకు రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన సందర్భంగా చౌరస్తాలో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో విషయం తెలుసుకున్న ఎస్ఐ రామ్మూర్తి పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకుని ఆటో డ్రైవర్లతో మాట్లాడి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం ఉపాధ్యాక్షుడు రవి, డ్రైవర్లు ఆదిరాల శ్రీనివాస్, పంగ రామయ్య, జానీమియా, వెంకటేశ్వర్లు, శంకర్, ఆదిరాల ముత్యాలు, గోవర్ధన్, యాదయ్య, జాహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# కొండమల్లేపల్లి నూతన ఎంపీడీవోగా రామ్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి మండల నూతన ఎంపీడీవోగా రామ్‌రెడ్డి శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. గతంలో కొండమల్లేపల్లి ఎంపీడీవోగా పనిచేసిన బాల రాజురెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నూతన ఎంపీడీవోగా రామ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంపీడీవో రామ్‌రెడ్డికి కార్యాలయ సిబ్బంది మండలంలోని వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన రామ్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు వసతులు కల్పించాలి

**మఠంపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

మండలకే ంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులు వసతులు లేక అనేక ఇబ ్బందులు పడుతున్నారని, వసతుల కల్పనకు అధికారులు కృషి చేయాలని ఎన్ఎస్‌యు ఐ మఠంపల్లి మండల అధ్యక్షుడు అన్నారు పాఠశాలలో మంచి నీటిసౌకర్యం లేక విద్యార్థులు అనేక ఇబ ్బందులు పడుతున్నారని, హాస్టల్‌లో రూంలకు డోర్లు లేక అన్నం కూడా సరిగా వండటం లేదని, గదులలో ఫ్యాన్లు, బాత్‌రూంల నిర్వహణ సరిగ్గా లేదని, వసతుల విషయంలో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాలను సందర్శించి వసతుల కల్పనకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లచ్చీరాం, చరణ్ పాల్గొన్నారు.






# సాయిబాబా మందిరంలో రధసప్తమి వేడుకలు

**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో శుక్రవారం రధసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఆదిత్యహృదయ పారాయణము విశేషంగా 11సార్లు, విష్ణుసహస్రనామం, మహిళలచే పారాయణం నిర్వహించారు. భీమయ్యశాస్త్రి ఆధ్వర్యంలో పారాయణ పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి మహానివేదన చేసి భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో సాయిబాబా కమిటి సెక్రటరీ ఒరుగంటి నాగేశ్వరరావు, కోశాధికారి తొడుపునూరి శేఖర్, కోట నాగేశ్వరరావు, ఒరుగంటి రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, విజయ, ఇందిర, లత, సీత, శ్రీదేవి, లీలావతి, వరలక్ష్మి, నాగలక్ష్మి, ఝాన్సీ, అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్‌గా ఎ.అశోక్‌రెడ్డి

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మునిసిపల్ కమీషనర్‌గా ఎ.అశోక్‌రెడ్డి శుక్ర వా రం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచ్యాల జిల్లాకు బదిలీకాగా నేరేడుచర్ల మున్సిపాల్టీలో మేనేజర్‌గా విధులు నిర్వ హిస్తున్న అశోక్‌రెడ్డికి కమీషనర్ బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# ఎంపీడీవోగా గుర్రం వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ

**నిడమనూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**



నిడమనూరు మండల నూతన ఎంపీడీవోగా గుర్రం వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలో ఎంపీడీవోగా పని చేసి బదిలీపై నిడమనూరుకు వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీవో ప్రమోద్‌కుమార్ యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ నారాయణపురంకు బదిలీ అయ్యారు. నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లును ఎంపీవో రామలింగయ్య, పర్యవేక్షకులు బబువనగిరి రమేష్, సీనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ, సంజయ్, సైదులు, వరలక్ష్మి, వివిధ శాఖల సిబ్బంది సన్మానించారు.

## జేఈఈ మెయిన్స్‌లో డిండి మోడల్ స్కూల్ విద్యార్థుల అర్హత

*డిండి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*

జేఈఈ మెయిన్స్-2024 ఫలితాల్లో డిండి మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో డిండి మోడల్ కళాశాలకు చెందిన వి.మాధవి, కె.రాజేశ్వరి, పి.శరత్,శ్రీకాంత్,సాయికిరణ్ అర్హత సాధించినందుకు కళాశాల ప్రిన్సిపల్ కరుణాకర్‌రెడ్డి,ఫ్యాకల్టీ వారిని అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ కరుణాకర్ మాట్లాడుతూ గత సంవత్సరం మెయిన్స్‌కు నలుగురు, ఈ విద్యాసంవత్సరం ఐదుగురు అర్హత సాధించి కళాశాలకు వన్నె తెచ్చినందుకు చాలాగర్వంగా ఉందన్నారు. ఈవిధంగా ప్రతి సంవత్సరం జేఈఈ మెయిన్స్‌తోపాటు నీట్, ఎంబీబీఎస్, ఎంసెట్ తదితర కాంపిటేటివ్ పరీక్షలతోపాటు ఎన్ఎంఎంఎస్‌లో కూడా తమ స్కూల్, కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. స్కూల్,కళాశాల అధ్యాపక బృందం రోజువారి తరగతుల నిర్వహణతో పాటు కాంపిటేటివ్ ఎగ్జాంకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, మోటివేషనల్ గైడ్‌గా ఉండడంతోపాటు విశాల మైన లైబ్రరీ, డిజిటల్ తరగతుల నిర్వహణ వారి విజయాలకు కారణమయ్యారని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ భారత సాధించడం మాకు చాలా ఆనందంగా ఉందని, మా ప్రిపరేషన్కు లైబ్రరీలో బుక్స్‌తో పాటు అనుభవం గల అధ్యాపకులు బోధించి కాంపిటేటివ్ జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించడానికి సఫలీకృతం చేశారని, ఈసందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. అభినందించిన వారిలో ప్రిన్సిపల్ కరుణాకర్‌రెడ్డి, అధ్యాపకులు అంజయ్య, రఘునందన్,జయంతి,ఆంజనేయులు ఉన్నారు.

## అనేక లోపాలతో ప్రహరీ గోడ నిర్మాణం

*కేతేపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:*



జపమాలమాత దేవాలయం తరపున 2018వ సంవత్సరములో సమాధుల స్థలం ప్రహరీగోడ నిర్మాణం నిమిత్తం క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ నల్లగొండ ద్వారా ప్రహరీ గోడకు రూ. 20లక్షలు మరియు చర్చి స్లాబ్ కొరకు రూ. 30లక్షలు మంజూరి కాగా 2023 సంవత్సరంలో వర్క్ ఆడర్ రావడం టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు అప్పగించడం జరిగింది. అట్టి గోడ నిర్మాణం అనేక లోపాలతో నిర్మాణం చేయబడి నవంబర్ 2వ తేదిన ప్రారంభోత్సవం కూడా జరిగింది. నిర్మాణం ప్రారంభోత్సవం నిండుగా 3నెలలు కూడా కాలేదు చుట్టుగోడ కృంగి కింద కట్టబడిన రాల్లు ఊడిపోయి పందులకు కుక్కలకు నిలయమైంది. నాసిరకం సిమెంట్ ఇసుక ఎక్కువ సిమెంట్ తక్కువగా వాడటం ఎత్తు తక్కువ ఉన్న పిల్లర్లపై ఇటుక ఎత్తుపెట్టి అడ్డభీం వేయడం అడ్డభీంకి పిల్లర్లకు మధ్య గ్యాప్ రావడం వలన గోడ కృంగి పోయి బీటలు రావడం ఇలాంటి నిర్మాణం బహుశా ఎవరు చూసి ఉండకపోవచ్చు. 3నెలల నుండి వర్షం లేకపోయిన ఇంతగా కృంగింది. అంటే వర్షం వస్తే ఎలా ఉంటుందో ఊహించుకోలేము. దేవాలయ స్లాబ్ కొరకు రూ. 30లక్షలు మంజూరీ చేయగా అట్టి దానికి ఏదో సాకుతో కమీషన్ల కక్కుర్తి కొరకు స్లాబ్ వేయడం జరిగింది. స్లాబ్ మీద రేకులు వేయుటకు నాసిరకం స్క్వేర్ పైప్స్ వాడటం చర్చిలోపల భాగంలో పాతగోడలు మరియు పేయింట్ వేయబడినవాటికి కనీసం దుమ్ము కూడా దులపకుండా పుట్టి వేయడం మారీవిడ్డూరం రాయి కట్టుబడికి అనేది ఈ చర్చికి చాలా ప్రాముఖ్యత అట్టి రాయి కట్టుబడికి పేయింట్ వేయించడం చాల విచిత్రం ఇలాంటి అక్రమ కార్యాకలాపాలకు స్వస్తిపలికి ఏపనికి డబ్బులు మజూరయ్యాయో ఆపనులనే చేయాలని జపమాలమాతా దేవాలయ పునరుద్దరణ కమిటి కేతేపల్లి వారు కోరుచున్నారు.



# ప్రజా,కార్మిక,రైతు వ్యతిరేక మోడీకి గుణపాఠం తప్పదు

*డిండి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*




కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు కేంద్రం స్వస్తి పలకాలని,లేనిఎడల రాబోవు రోజుల్లో రైతులు కార్మికులు ప్రజల ఏకమై బిజెపికి గుణపాఠం చెబుతారని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనోద్దీన్ అన్నారు. శుక్రవారం డిండి మండల కేంద్రంలోని రాజీవ్‌చౌక్‌లో ఎఐటియుసి, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పేదలకు కార్మికులకు మేలు చేసేవి కావని,కేవలం అంబానీ అదాని లాంటి బడా బాబులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ ఫోరం చేస్తూ కార్మికులను పొట్ట కొట్టేందుకు పన్నాగం పడుతున్నారన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ సరిహద్దుల్లో ముళ్లకంచెలు వేసి రైతులను ఇబ్బంది పెడుతూ ఢిల్లీకి రాకుండా అడ్డుపడుతూ రైతన్నను ఇబ్బందులు పెడుతున్న వైనం మోడీ ప్రభుత్వం నియంతృత్వానికి నిదర్శనమని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏటా దేశంలో 9 కోట్ల ఎకరాల్లో పంటలు పకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతున్నా తెలంగాణ రాష్ట్రంలోని గత పది సంవత్సరాల కాలంలో కరువు వరదల వల్ల 28,550 కోట్ల విలువ గల పంటలు రైతులు నష్టపోయారని కార్పొరేట్ల ఆదేశాలకు లోబడి కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టాలు చేయడానికి నిరాకరిస్తున్నా యన్నారు. నేటి వరకు విత్తన చట్టం పార్లమెంటులో పెండింగ్లోనే ఉందని, రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామ దాసు కనకాచారి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బూషిపాక లింగమయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎలిమినేటి హుస్సేన్, నాయకులు చక్రి,రామావత్ జవహర్లాల్, కే.భారతి, కిరణ్, బుడ్డయ్య , వెంకటయ్య, పర్వతాలు, లాభాను గంగమ్మ, బల్మూరు లక్ష్మయ్య,జాజాల అలివేలు, జంగమ్మ లక్ష్మి, అంజలి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విధానాలను ఎండగట్టాలి

*కట్టంగూర్,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలలను ప్రతి ఒక్కరు ఎండగట్టాలని సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె సందర్భంగా కట్టంగూరు మార్కెట్ నుండి సెంటర్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో ఆలిండియా రోడ్డు ట్రాన్స్పోర్టేషన్ యూనియన్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కట్టంగూరు సెంటర్లో నిరసన నిర్వహించారు. ఈసందర్భంగా పెంజర్ల సైదులు మాట్లాడుతూ నేషనల్ మోనిటైజేషన్ పాలసీ ఉపశమహరించుకోవాలని,,3నెలలు ఆటో, క్యాబ్, మోటార్ వెహికిల్‌లపై ఈయంఐపై మారిటోరియం ప్రకటించాలని, ఆటో డ్రైవర్స్ ల ఇన్సూరెన్స్ ఫిట్నెస్ ప్రభుత్వమే భరించాలని, రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,, హిట్ అండ్ రన్ (బిఎన్ స్ )106(1)(2)సెక్షన్స్ రద్దు చేయాలని, ఫ్రీ బస్సువల్ల నష్ట పోతున్న ఆటో,క్యాబ్, టాటా ఏసీ డ్రైవర్స్‌ని ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు గుడుగుంట్ల రామక్రిష్ణ,ఆటో యూనియన్ మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్,నల్గొండ రూట్ అధ్యక్షులు తండు నాగయ్య,పెందోటి నాగేష్, దాసరి ప్రవీణ్,లతీఫ్, కలిమేర చంద్రయ్య, బొమ్మకంటి శ్రీను, బండారి యాదయ్య పాల్గొన్నారు.

## మండలానికి మంచిపేరు తేవాలి

ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య

*కట్టంగూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



నూతనంగా మండలానికి వచ్చిన అధికారులు మంచి గుర్తింపును తీసుకు రావాలని కట్టంగూర్ ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోని ఎంపిపి ఛాంబర్‌లో మండలా నికి నూతనంగా విచ్చేసిన తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌లు మర్యాదపూర్వకంగా ఎంపిపి జెల్లా ముత్తి లింగయ్యను కలిశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ నూతనంగా విచ్చేసిన అధికారులు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ మండలానికి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్, ఎంపిడిఓలకు ఎంపిపి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి,పిఆర్ ఎఈ జమీల్ అహ్మద్,ఎపిఓ కడియం రాంమోహన్, సీనియర్ అసిస్టెంట్ మంజుల, టైపిస్టు వాణి,పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్,కంచర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యం పట్టివేత

*కేతేపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:*



ఉప్పలపాడు గ్రామంలో నంద్యాల సరోజనమ్మ ఇంటిని జటంగి వీరయ్య తండ్రి బిక్షం గ్రామము కేతేపల్లి కిరాయికి తీసుకొని అట్టి ఇంట్లో పక్కన ఒక్క రూమ్‌లో 20 క్వింటాల పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వ చేసి యుండగా ఎస్ఐ శివతేజ మరియు సివిల్ సప్లై డిటి జ్యోతి శుక్రవారం తనిఖీ చేసి అట్టి బియ్యాన్ని సీజ్ చేసి అట్టి బియ్యంను స్వాధీనం చేసుకొని క్రిమినల్ కేసు మరియు 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ శివతేజ, మరియు సివిల్ సప్లై డిటి జ్యోతి తెలిపారు.

## కట్టంగూర్ ఎంపిడిఓగా జ్ఞానప్రకాష్‌రావు

*కట్టంగూర్,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*



కట్టంగూర్ ఎంపిడిఓగా పెరుమాల్ల జ్ఞానప్రకాష్‌రావు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కాగా గతంలో ఇక్కడ ఎంపిడిఓగా పనిచేసిన పోరెండ్ల సునీత సూర్యాపేట జిల్లాలోని నూతన్‌కల్‌కు బదిలీకాగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరులో ఎంపిడిఓగా పనిచేస్తున్న జ్ఞాన ప్రకాష్‌రావు ఇక్కడకు వచ్చారు. ఈ సందర భంగా నూతనంగా ఎంపిడిఓగా పదవీబాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓకు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సూరింటెండెంట్ పి.చలపతి, పిఆర్ ఎఈ జమీల్‌అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ మంజుల, టైపిస్టు వాణి,కార్యదర్శి వడ్లకొండ అశోక్, ఈపూరి రవీందర్,ఎపిఓ కడియం రాంమోహన్,ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వైభవంగా రామలింగేశ్వరుని బ్రహ్మోత్సవాలు

**జనంతో కిక్కిరిసిపోతున్న చెర్వుగట్టు**

**కళ్యాణానికి కదలి వస్తున్న అశేష భక్తజన సందోహం**



నార్కట్‌పల్లి , ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీశ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా , అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.నేటి నుండి ఫిబ్రవరి 21 వరకు జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప మరియు వారి తనయుడు వేముల విపుల్ ఉత్సవ ప్రారంభ పూజలలో పాల్గొన్నారు. నేడు తలంబ్రాలు, నేటి రాత్రి (తెల్లవారితే శనివారం 4గంటలకు ) స్వామి అమ్మవార్ల కళ్యాణ వైభోగం జరుగుతున్నందున జిల్లా నలు మూలలనుండే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాలనుండి అశేష భక్త కోటి తరలివస్తూ గట్టుపై ఎంతో కోలాహల వాతావరణం నెలకొన్నది.శైవాగమ వేదపండితులు అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని, పి.నీలకంఠశివాచార్య, ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం శైవాగమశాస్త్ర ప్రకారం ఆలయ మహామండపంలో మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.స్వామి వారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి మహామండపంలో స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందించి వేదాశీర్వచనాలను అందజేశారు.కార్యక్రమాలలో ఆలయ అధికారులు, గ్రామస్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రథసప్తమి రోజున పరమేశ్వరుని కళ్యాణోత్సవం జరిగే ఏకైక శైవ క్షేత్రం చెర్వుగట్టు .రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి కూడా వచ్చే భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం భద్రత, త్రాగు నీటి సౌకర్యం, పార్కింగ్, సానిటేషన్,క్యూలైన్లు వంటి అన్ని సదుపాయాలను కల్పించారని,భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి సంయమనంతో ఉత్సవాలలో పాల్గొని స్వామి అమ్మవర్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు తెలిపారు.

**ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాలు :**

ఉదయం – వేదమంత్రోచ్ఛరణ, యాగశాల ప్రదక్షిణ, గణపతి పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, పుణ్యాహవాచనము,పంచగవ్య ప్రాశన,ప్రోక్షణ,ప్రాశన, ఋత్విక్వరణ దీక్షాధారణ, అఖండస్థాపన, త్రిశూల పూజ,నీరాజన మంత్రపుష్పము,తీర్థప్రాద వినియోగములు,

సాయంకాలం – మృత్సంగ్రహణ, అంకురార్పణ, ప్రధాన కలశారాధన, మదనాగ్నిచే అగ్ని ప్రతిష్ఠాపన, ఆవరణ హక్షమము, మూలమంత్ర హోమములు, ధ్వజారోహణ, శాలాబలిహరణ,నీరాజన మంత్రపుష్పములు. రాత్రికి (తెల్లవారితే శనివారం ఉదయం 4 గం.లకు ) స్వామి వారి కళ్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణఅధికారి ఎస్.నవీన్ తెలిపారు.

**గట్టుపై ఉత్సవ శోభ:**

ఉత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం గట్టుపై ఉన్న స్వామి వారి ప్రధాన ఆలయంతో పాటు ఇతర దర్శనీయ స్థలాలను, గట్టు కింద అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.నంది విగ్రహం, ప్రధాన ఆలయ గాలిగోపురం, మహామండపం, పార్వతీ అమ్మవారి ఆలయ గోపురం, మెట్ల దారిలో ఉన్న రాజగోపురాలకు రంగులద్ది విద్యుత్ దీపాలతో అలంకరించడంతో బ్రహ్మోత్సవ వైభవాన్ని చాటుతున్నాయి.కళ్యాణ వేదిక ఎదురుగానే యాగశాలను నిర్మించి



హోమములను జరుపుతున్నారు.భక్తుల సౌకర్యార్థం ఘాట్‌రోడ్డుపై రెండు చోట్ల నూతనంగా మరుగుదొడ్లు నిర్మించి మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు.పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా నార్కట్‌పల్లి, కట్టంగూరు,యల్లారెడ్డిగూడెం,గ్రామాల పంచాయితీ సిబ్బంది సేవలను తాత్కాలికంగా వినియోగించుకుంటున్నారు.ఉత్సవాలు పూర్తయ్యేవరకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.కరోనా,స్వైన్ ఫ్లూ, ఇంకా ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తకుండా గట్టు పైన, కింద ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందితో నిరంతర అత్యవసర వైద్య సేవలను అందిస్తున్నారు.చెర్వుగట్టుకు చేరుకునే అన్ని మార్గాలలో కూడా పెద్ద పెద్ద తోరణాలను ఏర్పాటు చేసి దేవస్థానం వారు భక్తులకు స్వాగతం పలుకున్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు ఎస్పీ పర్యవేక్షణలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు నార్కట్‌పల్లి ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

రథసప్తమి (సూర్య జయంతి) సందర్భంగా సూర్యభగవానుని ఆరాధన, ప్రత్యేక పూజలు, ఆదిత్యహృదయం పారాయణం, సూర్యనమస్కారాలను ఆచరించారు.

**బ్రహ్మోత్సవాలకు తరలివస్తున్న భక్తులకు స్వాగతం**

వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం వారు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అనేక ఏర్పాట్లు చేస్తున్నారు.ఇప్పటికే స్వామి వారి





బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ప్రచార రథం అనేక గ్రామాలలో మరియు ఇతర జిల్లాల్లో కూడా ప్రచారం నిర్వహిస్తుండగా ముఖ్య ప్రదేశాలలో ప్రత్యేక ఆర్చీలు, పోస్టర్లు మరియు ఫ్లెక్సీలతో స్వామి వారి బ్రహ్మోత్సవాలకు తగిన ప్రచారం నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ తెలిపారు.అశేశంగా తరలి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని మౌళిక వసతులను, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఏర్పడకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకున్నట్లుగా ఆయన వివరించారు.దేవస్థానానికి వచ్చే భక్తుల కొరకు దేవాలయం ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమం ఉన్నందున భక్తులు అన్నదానానికి విరాళాలు అందించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

**బ్రహ్మోత్సవాలు 2024 ....**

ఫిబ్రవరి 14 నుండి ఫిబ్రవరి 21 2024 వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా

16.02.2024 శుక్రవారం (తెల్లవారితే శనివారం) శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం

18.02.2024 ఆదివారం (తెల్లవారితే సోమవారం) శ్రీ స్వామి వారి అగ్నిగుండాలు

19.02.2024 సోమవారం (తెల్లవారితే మంగళవారం ) దోపోత్సవం,అశ్వవాహన సేవ

20.02.2024 మంగళవారం మహాపూర్ణాహుతి, పుష్పోత్సవం,ఏకాంత సేవలు

21.02.2021 బుధవారం సాయంత్రం చెర్వుగట్టు, యల్లారెడ్డిగూడెంలలో గ్రామోత్సవం

# చిట్యాలలో అంతర్ జిల్లా సెంట్రింగ్ మెటీరియల్ దొంగల అరెస్టు



చిట్యాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త : అంతర్ జిల్లా సెంట్రింగ్ మెటీరియల్ దొంగల ముఠాను చిట్యాలలో అరెస్టు చేశారు. నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం స్థానిక రైల్వే క్రాస్‌రోడ్డు వద్ద ఎస్ఐ సైదాబాబు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా సెంట్రింగ్ మెటీరియల్ దొంగల ముఠా పోలీసులు చూసి వాహనాన్ని వదిలి పారిపోతుండగా వారిని పట్టుకొని విచారించారు. మండలంలోని వట్టిమర్తి స్టేజి వద్ద నూతనంగా ఇంటి నిర్మాణం చేపడుతున్న చింతపల్లి నరసింహా స్లాబు కోసం సెంట్రింగ్ మేస్త్రీ మెట్టు కృష్ణయ్య సెంట్రింగ్ మెటీరియల్‌ను ఇంటి బయట ఉంచాడు. విషయం కనిపెట్టిన దొంగల ముఠా సభ్యులు అర్ధరాత్రి 2.30ని.ల సమయంలో అశోక్ లేలాండ్ దోస్త్ వాహనంలో సెంట్రింగ్ మెటీరియల్ దొంగలిస్తుండగా శబ్దాలు విని పక్క ఇంట్లోనే ఉన్న చింతపల్లి నరసింహ నిద్రలేచి బయటకు వచ్చి గట్టిగా అరవగా ఇట్టి దొంగలు వాహనంతో పారిపోయారు. విషయాన్ని సెంట్రింగ్ యజమాని కృష్ణయ్యకు తెలుపగా కృష్ణయ్య 120 బాక్సులు దొంగలించబడిన గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయాన్ని నేరస్తులు అంగీకరించారు. విచారణలో మోత్కూరు మండలం లోని దత్తప్పగూడెం, అనాజిపురం, మోత్కూరు, చిట్యాల మండలంలోని వెలిమినేడు, వట్టిమర్తి, రామన్నపేటలో మొత్తం 927 సెంట్రింగ్ బాక్సులను దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. దొంగతనం చేసిన వారిలో సభావత్ సత్తయ్య, రమావత్ దేవలా, అంగోతు నీలవతి, కేతావత్ జానీ, కేతావత్ నాన్ను, రమావత్ పద్మలతోపాటు ముగ్గురు మైనర్ బాలలు ఉన్నారు. వీరి నుండి 2లక్షల విలువ చేసే మొబైల్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. దొంగల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ సైదా బాబు, హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ, అహ్మద్, కానిస్టేబుల్ నాగరాజు, ఖలీమ్, సాయికుమార్, లింగయ్య, చినబాబు, వరలక్ష్మి, హోంగార్డు సందీప్, శ్రీనులను ఆయన అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐ కె.నాగరాజు, ఎస్ఐ డి. సైదాబాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

